


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 139 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు శనివారం 24 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :139 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE SAT 24 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## అమెరికా టారిఫ్‌లపై కనీసం నోరెత్తరు

### మోడీ సర్కార్‌పై రాహుల్ గాంధీ ఫైర్



**పెన్ పవర్ డెస్క్:** మోడీ సర్కార్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. మోడీ పరిపాలనలో భారత ఆర్థిక వ్యవస్థ డెడ్ ఎకానమీగా మారిందని విమర్శించారు. అమెరికా సుంకాలు భారత వస్త్ర పరిశ్రమను తీవ్రంగా దెబ్బ తీస్తున్నాయని.. వస్త్ర ఎగుమతిదారులకు కేంద్రం ఆదుకోవడం లేదని మండిపడ్డారు. భారత ఆర్థిక వ్యవస్థపై భారం పడుతున్న సుంకాల సమస్యను మోడీ సర్కార్ పరిష్కరించడం లేదని నిప్పులు చెరిగారు. హర్యానాలోని ఒక వస్త్ర కర్మాగారాన్ని శుక్రవారం (జనవరి 22) రాహుల్ గాంధీ సందర్శించారు.

- మిగతా2లో

## ట్రంప్ వ్యాఖ్యలు పూర్తిగా అబద్ధం

- తన వల్లే ఇరాన్‌లో 800 మందికి పైగా ఉరిశిక్షలు ఆగిపోయాయన్న ట్రంప్
- తాము మరణ శిక్షల నిర్ణయమే తీసుకోలేదన్న మొవాహెది
- తప్పుదారి పట్టించే ప్రచారం చేయవద్దని మీడియాకు విన్నపం

- మిగతా2లో




## భారత బ్యాడ్మింటన్ దశ దిశ మార్చిన క్రీడాకారిణి సైనా



- సైనా నెహ్వాల్‌పై మంత్రి నారా లోకేశ్ ప్రశంసల జల్లు
- భారత బ్యాడ్మింటన్ గతిని మార్చిన క్రీడాకారిణి అని కితాబు
- సైనా క్రీడా ప్రస్థానం యువతకు ఆదర్శమని వెల్లడి
- ఆమె తదుపరి ప్రయాణం విజయవంతం కావాలని ఆకాంక్ష

**పెన్ పవర్ డెస్క్:** ప్రముఖ బ్యాడ్మింటన్ స్టార్ సైనా నెహ్వాల్ ఆట నుంచి వైదొలగిన సందర్భంలో ఏపీ మంత్రి నారా లోకేశ్ ఆమెపై ప్రశంసల వర్షం కురిపించారు. భారత క్రీడా రంగానికి ఆమె చేసిన సేవలు వెలకట్టలేనివని కొనియాడుతూ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. సైనా నెహ్వాల్ నిజమైన మార్గదర్శకురాలని, భారత బ్యాడ్మింటన్ దశ దిశను మార్చిన ఘనత ఆమెకే దక్కుతుందని లోకేశ్ పేర్కొన్నారు. కేవలం తన పట్టుదల, అత్యుత్తమ ఆటతీరుతో భారత బ్యాడ్మింటన్‌ను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లారని మంత్రి ప్రశంసించారు. సైనా క్రీడా ప్రయాణం

- మిగతా2లో

## మా వైపు నుంచి ప్రయత్నిస్తున్నాం...

### బ్యాంకర్లు కూడా సహకరించాలి

- దావోస్ పర్యటన ముగించుకుని నేరుగా ఎస్ఎల్బీసీ సమావేశానికి హాజరైన సీఎం
- టిడ్కో ఇళ్ల రుణాలకు సంబంధించి సాంకేతిక సమస్యల పరిష్కారానికి చర్యలు
- ఎంఎస్ఎంఈలకు ఊతమిస్తేనే అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయని వెల్లడి
- డ్వాక్రా సంఘాల ఖాతాలపై విధిస్తున్న 15 రకాల ఛార్జీలను తగ్గించాలని సూచన
- రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు రూ.10 కోట్లు విరాళమిచ్చిన యూనియన్ బ్యాంక్




**పెన్ పవర్ డెస్క్:** "టిడ్కో ఇళ్ల విషయంలో గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం వల్ల వేలాది మంది లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించి, పేదలకు అండగా నిలిచేందుకు మా ప్రభుత్వం తరపున శాయశక్తులా ప్రయత్నిస్తున్నాం. లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేసే విషయంలో ఉన్న సాంకేతిక ఇబ్బందులను తొలగించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈ క్రమంలో బ్యాంకర్లు కూడా ఉదారంగా వ్యవహరించి మాకు సహకరించాలి..." అని ముఖ్యమంత్రి చంద్రబాబు బ్యాంకర్లకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించడమే తమ లక్ష్యమని, ఇందుకు బ్యాంకులు పూర్తి స్థాయిలో భాగస్వామ్యం కావాలని ఆయన ఆకాంక్షించారు. దావోస్ పర్యటనను విజయవంతంగా ముగించుకుని శుక్రవారం రాష్ట్రానికి చేరుకున్న ముఖ్యమంత్రి, ఏమాత్రం విశ్రాంతి తీసుకోకుండా నేరుగా సచివాలయంలో జరిగిన 233, 234వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల (ఎస్ఎల్బీసీ) సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా 2025-26 వార్షిక రుణ ప్రణాళిక అమలు, ఎంఎస్ఎంఈలు, వ్యవసాయ రుణాల తీరుతెన్నులపై సుదీర్ఘంగా సమీక్షించారు.

**ఎంఎస్ఎంఈలే ఆర్థిక ప్రగతికి ఇంజిన్లు**

రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించాలంటే సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) బలోపేతం కావడం అత్యంత ఆవశ్యకమని సీఎం స్పష్టం చేశారు. అభివృద్ధి ఫలాలు సమాజంలోని అట్టడుగు వర్గాలకు చేరాలంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందన్నారు. "బలహీన వర్గాలకు చేయూతనిచ్చే ఎంఎస్ఎంఈలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వండి. వీటిని ప్రోత్సహిస్తే ప్రాథమిక రంగంతో పాటు పారిశ్రామిక, సేవా రంగాలు కూడా సమాంతరంగా అభివృద్ధి చెందుతాయి. పేద, ధనికుల మధ్య అంతరాలు తగ్గాలంటే బడుగు వర్గాలకు ఆర్థిక చేయూత అందాలి," అని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఇప్పటివరకు ఎంఎస్ఎంఈలకు రూ. 95,714 కోట్ల మేర రుణాలు జారీ చేసినట్లు బ్యాంకర్లు ఈ సందర్భంగా సీఎంకు వివరించారు.

**నమ్మకమే పెట్టుబడి... బ్రాండింగే బలం**

గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ గాడి తప్పిందని, విచ్చలవిడిగా అప్పులు తేవడం వల్ల వడ్డీ భారం పెరిగిందని సీఎం గుర్తు చేశారు. అయితే, ప్రస్తుతం తమ ప్రభుత్వంపై ఉన్న క్రెడిబిలిటీ కారణంగా తక్కువ వడ్డీలకే రుణాలు తెచ్చుకునే వెసులుబాటు కలిగిందన్నారు. "క్రెడిబిలిటీ, బ్రాండింగ్‌కు మేం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. రాష్ట్రంలో రూ.2 లక్షల కోట్ల మేర రుణాలను రీ-షెడ్యూల్ చేసుకునే అవకాశం ఉంది. ఇప్పటి వరకు రూ.49 వేల కోట్ల రుణాలను రీ-షెడ్యూల్ చేయడం ద్వారా రూ.1108 కోట్ల మేర ఆదా చేసుకోగలిగాం," అని సీఎం వివరించారు. ప్రజలకు భరోసా ఇచ్చేలా పాలన సాగుతోందని,

- మిగతా2లో

## జగన్ ఫొటోను తీసేయడం తప్ప కూటమి ప్రభుత్వం చేసిందేమీ లేదు

- చంద్రబాబు చేపట్టిన భూసర్వే ఓ దిక్కుమాలిన సర్వే అన్న పేర్ని నాని
- కూటమి ప్రభుత్వం ఒక్క కొత్త పాస్‌బుక్ అయినా ఇచ్చిందా అని ప్రశ్న
- జగన్ చేపట్టిన సమగ్ర భూ సర్వేలో ఎలాంటి లోపాలు లేవని వ్యాఖ్య



**పెన్ పవర్ డెస్క్:** చంద్రబాబు చేపట్టిన భూ సర్వే దిక్కుమాలిన సర్వే అంటూ వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో రైతులకు ఏ ఒక్క సమస్యనైనా పరిష్కరించిందా అని ప్రశ్నించారు. జగన్ హయాంలో చేపట్టిన

- మిగతా2లో

## నా పరిస్థితే ఇలా ఉంటే కార్యకర్తల గతేంటి?

### హోం మంత్రి అనితపై జేసీ అసంతృప్తి



- తన గన్ లైసెన్స్ రెన్యూవల్ చేయడం లేదని జేసీ ప్రభాకర్ రెడ్డి ఆరోపణ
- ఎన్ని లేఖలు రాసినా హోం మంత్రి అనిత స్పందించడం లేదని వ్యాఖ్య
- ఇది ఎమ్మెల్యేను, తనను అవమానించడమేనని జేసీ ఆవేదన

- మిగతా2లో




## ఇరాన్ పై కమ్ముకుంటున్న యుద్ధ మేఘాలు...

### భారీగా ఆయుధాలు తరలిస్తున్న అమెరికా!

- ఇరాన్ అణు కార్యక్రమం కొనసాగిస్తే మళ్లీ దాడులు తప్పవన్న ట్రంప్
- అమెరికా హెచ్చరికలతోనే ఇరాన్ ఉరిశిక్షలు నిలిపివేసిందన్న వాదన
- మధ్యప్రాచ్యానికి తరలివస్తున్న భారీ యుద్ధ విమాన వాహక నౌకలు
- ఇరాన్ అల్లర్లలో 20 వేల మందికి పైగా మరణించినట్లు అంచనా
- శాంతి స్థాపన కోసం 'బోర్డ్ ఆఫ్ పీస్' ఏర్పాటు చేసినట్లు ప్రకటన

- మిగతా2లో

## కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకోండి

- అమరావతికి రాజధాని హోదా కల్పించడంలో కేంద్రం తాత్సారం చేస్తోందన్న షర్మిల
- రాష్ట్రానికి ప్రాజెక్టులు, నిధులు రావడం లేదని విమర్శ
- మోదీకి మద్దతుగా నిలవాల్సిన అవసరం ఏముందని ప్రశ్న

- మిగతా2లో



## కేటీఆర్ చాలా దుర్మార్గుడు.. ఆయనకు క్యారెక్టర్ ఎక్కడుంది..?



**పెన్ పవర్ డెస్క్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్ర విమర్శలు చేశారు. కేటీఆర్ చాలా దుర్మార్గుడు అని.. ఆయనకు క్యారెక్టర్

- మిగతా2లో

## కేరళలో మార్పు అనివార్యం..

### అక్కడ బీజేపీ విజయం ఒక నగరంతో ప్రారంభమైంది

- గుజరాత్‌లోనూ బీజేపీ విజయం ఒక నగరం నుంచే ప్రారంభమైందన్న మోదీ
- కేరళలో ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్‌ల అవినీతిని అంతం చేస్తామన్న ప్రధాని
- కేరళ ప్రజలు అభివృద్ధి, సుపరిపాలన ఇచ్చే బీజేపీ వైపు చూడాలని వ్యాఖ్య

- మిగతా2లో



## మేడారం జాతరపై కేంద్రం ఫోకస్..

### రూ.3 కోట్ల 70 లక్షలు విడుదల

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రత్యేక చొరవ
- విడుదల చేసిన గిరిజన, పర్యాటక మంత్రిత్వ శాఖలు



**పెన్ పవర్ డెస్క్:** గిరిజన కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగ మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి చొరవతో కేంద్ర పర్యాటక మంత్రిత్వ, గిరిజన మంత్రిత్వ శాఖలు రూ.3 కోట్ల 70లక్షలు విడుదల చేశాయి.

- మిగతా2లో

## ఎడిటర్ వ్యూ

# దేశభక్తిని పొందించిన జనగణమన

భారత జాతీయ గీతంగా జనగణమన 1911లోరవీంద్రనాథ్ ఠాగూర్ రచించిన, మొదటిసారి పాడిన గీతాన్ని 1950 జనవరి 24న రాజ్యాంగ సభ స్వీకరించిన రోజు. జనగణమన భారత జాతీయగీతం. నోబెల్ బహుమతి గ్రహీత, రవీంద్రనాథ్ టాగోర్ రాసిన బెంగాలీ గీతం లోని మొదటి భాగం ఇది. భారత జాతీయగీతం సంస్కృత పద భూయిష్టమైన బెంగాలీ భాషలో ఉంది. 1911 డిసెంబర్ 27 న కలకత్తాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో మొదటి సారిగా పాడారు.1912 జనవరి లో ఈ గీతాన్ని "తత్వ భోదిని" అనే పత్రిక "భారత విధాత" అనే పేరుతో ప్రచురించింది. 1950 జనవరి 24 న జాతీయగీతంగా రాజ్యాంగ సభ స్వీకరించింది. ఈ గీతానికి సంగీత బాణీ కూడా ముందుగా ఠాగూర్ సృష్టించారు. బాణీ కనుగుణంగా ఈ గీతాలాపన చేసేందుకు 52 సెకండ్లు పడుతుంది. అప్పుడప్పుడు మొదటి, చివరి పాదాలను మాత్రమే పాడే పద్ధతి కూడా ఉంది. దీనికి 20 సెకండ్లు పడుతుంది. భారతదేశ జాతీయగీతం 'జనగణమన' గీతాన్ని విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ నిజానికి 1911లోనే రాశారు. అదే ఏడాది డిసెంబర్ 27న కోల్‌కతాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశాలలో కూడా దానిని ఆలపించారు. ఆ తర్వాత కూడా జాతీయోద్యమం నేపథ్యంలో ఆ గీతాన్ని అనేక సార్లు, అనేక వేదికల మీద ఆలపించారు. అయితే ఇప్పుడు మనం వినే ట్యూన్‌లో కాకుండా, నిర్ధిష్టమైన స్వర కల్పన లేకుండా, ఎవరికి నచ్చిన రాగంలో వాళ్లు పాడుకునే వారు. జనగణమనకు ఆ స్వరాన్ని కట్టింది ఒక ఐరిష్ జాతీయురాలైతే... దానికి వేదికైంది చిత్తూరు జిల్లా మదనపల్లె అనే విషయం చాలా మందికి తెలియని తెలియదు. భారత స్వాతంత్రోద్యమాన్ని బలపరిచిన డాక్టర్ అనీబిసెంట్ మదనపల్లెలో థియోసాఫికల్ కాలేజీని స్థాపించారు. ఐరిష్ జాతీయుడైన ప్రముఖ విద్యావేత్త జేమ్స్ హెన్రీ కజిన్స్ దాని ప్రిన్సిపాల్‌గా ఉండేవారు. లండన్ మ్యూజిక్ కాలేజిలో చదువుకున్న ఆయన భార్య మార్గరెట్ కజిన్స్ అక్కడ సంగీతాన్ని నేర్పించేవారు. 1919లో దక్షిణ భారతదేశ పర్యటనలో ఉన్న రవీంద్రనాథ్ ఠాగూర్ ఒకరోజు బెంగళూరు చేరుకున్నారు. అక్కడ ఉన్నపుడే ఆయనకు మదనపల్లె వాతావరణం, జేమ్స్ కజిన్స్ కవిత్వం అంటే చాలా ఇష్టమైన ఠాగూర్, కజిన్స్ అక్కడే ఉన్న విషయం తెలుసుకుని, ఆయన విశ్రాంతి కోసం మదనపల్లెలోని థియోసాఫికల్ కాలేజీ చేరుకున్నారు. ఠాగూర్‌కు ప్రశాంత వాతావరణం కలిగిన థియోసాఫికల్ కాలేజీలో ప్రతి బుధవారం భోజనాల తర్వాత విద్యార్థులంతా కలిసి పాటలు పాడేవాళ్లు. ఆ సమయంలో అక్కడే ఉన్న ఠాగూర్, ఒక కార్యక్రమంలో పాల్గొని, ఆ సందర్భంగా ఆయన స్వయంగా తన గొంతుకతో జనగణమన ఆలపించారు. ఠాగూర్ కంఠస్వరం నుంచి వెలువడిన ఆ పాటకు విద్యార్థులంతా గొంతు కలిపారు. మార్గరేట్ కజిన్స్ కూడా ఆ సమయంలో అక్కడే ఉండి, పాటలోని దేశభక్తిని, జాతీయ భావాన్ని గమనించారు. కానీ అప్పటికి జనగణమనను ఎవరికి వారే తోచిన రీతిలో పాడుకునే వారు. ఎవరూ రాగయుక్తంగా పాడ లేదు. కనుక దానిని తానే స్వరబద్ధం చేయాలని నిర్ణయించు కున్నారు.తెల్లవారి ఆమె ఠాగూర్‌ను కలిసి జనగణమనను స్వరబద్ధం చేయాలన్న తన కోరికను వెలిబుచ్చారు. దీనికి అంగీకరించిన ఠాగూర్, ఆమెకు ఆ పాట అర్థాన్ని వివరించారు. దానికి స్వరం ఎలా ఉంటే బాగుంటుందో సూచించారు. తర్వాత మార్గరేట్ కజిన్స్ తన విద్యార్థినుల సహాయంతో ప్రతి పదానికి అర్థం తెలుసుకుంటూ దానికి. బాణీ సమకూర్చారు. తర్వాత ఠాగూర్‌కు తాను కట్టిన స్వరాన్ని వినిపించారు. కొన్ని చిన్న చిన్న సంగీత పరికరాలతో విద్యార్థులు రాగయుక్తంగా పాడిన జనగణమన గీతాన్ని విన్న ఠాగూర్ ఆమెను ఎంతగానో అభినందించారు. బెంగాల్‌లో పుట్టిన జనగణమన గీతం మదనపల్లెలో స్వరాన్ని సమకూర్చు కున్నది. రవీంద్రనాథ్ ఠాగూర్ మదనపల్లెలో ఉన్న సమయంలోనే ఒక ఉదయాన థియోసాఫికల్ కాలేజీ ప్రాంగణం లోని చెట్టుకింద కూర్చుని జనగణమనను ఆంగ్లం లోనికి అనువదించారు కూడా. ఆ తర్వాత దానిని తన అందమైన చేతిరాతతో రాయడమే కాకుండా, కింది భాగంలో దాని పేరు 'మార్నింగ్ సాంగ్ ఆఫ్ ఇండియా' అని రాశారు. దాని కింద ఫిబ్రవరి 28, 1919 అని రాసి, సంతకం చేసి, మార్గరేట్ కజిన్స్‌కు బహుమానంగా ఇచ్చారు. మదనపల్లె కాలేజీ వదలివెళ్లే ముందు ఠాగూర్ దానిని 'దక్షిణ భారతదేశపు శాంతినికేతన్' అని కీర్తించారు. నిజానికి జనగణమన దేశభక్తి గేయం. 'జన గణ మన' ఇక నుంచీ మన కొత్త గణతంత్ర రాజ్యానికి జాతీయ గీతమనీ, దీన్ని అంతా గౌరవించి ఆదరించాలనీ 1950 జనవరి 24న రాజ్యాంగ సభ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ ఓ ప్రకటన చేశారు. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో మహోన్నత పాత్ర పోషించిన 'వందేమాతరం' గీతాన్ని కూడా జన గణ మనతో సమానంగా గౌరవించి ఆదరించాలి" అని ఆ రోజున రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. భారతదేశ రాజ్యాంగం ఆర్టికల్ 51ఏలో ఈ గీతాన్ని గౌరవించాలంటూ ప్రజలకు విజ్ఞప్తి చేసిన ప్రస్తావన కనిపిస్తుంది. "ప్రతి పౌరుడూ రాజ్యాంగానికి కట్టుబడి ఉండాలి. జాతీయ పతాకం, జాతీయ గీతం వంటి రాజ్యాంగ ఆదర్శాలు, లక్ష్యాలు, సంస్థలను గౌరవించాలి" అని ఈ చట్టం పేర్కొంటున్నది. ప్రార్థనగా, కృతజ్ఞతగా పఠించే 52 సెకన్ల ఈ చిన్న గీతానికి ఉన్నంత గుర్తింపు , భారత దేశంలో, ప్రపంచంలో కూడా మరే గీతానికీ లేదు. మన జాతీయ గీతం దేశ సమైక్యతకు సరైన ప్రతీకగా నిలిచింది. జాతీయ గీతం, జాతీయ పతాకం పట్ల గౌరవం, ప్రేమాభిమానాలు ప్రదర్శించడమంటే మాతృభూమిని గౌరవించు కోవడమే అవుతుంది. ఇది ప్రతి ఒక్కరిలో దేశభక్తిని, జాతీయ భావాన్ని నింపడానికి ఉపకరిస్తుంది. జనగణమన పాడినప్పుడు దాని అర్థాన్ని కూడా ఒక్కసారి మననం చేసుకోవాలి. దాని నేపథ్యాన్ని, అర్థాన్ని, ప్రాధాన్యతను గుర్తించి, తర్వాత తరం వారికి చేర్చాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

# కేటీఆర్ చాలా దుర్మార్గుడు.. ఆయనకు క్యారెక్టర్ ఎక్కడుంది..?

- మొదటి పేజి తరువాయి

ఎక్కడుంద న్నాడు. బీఆర్ఎస్ హయాంలో హైదరాబాద్‌తో పాటు నిజామాబాద్‌లో కేటీఆర్ వివిధ రకాల నార్కోటిక్ సరఫరా పెంచిండని ఆరోపించారు. జూబ్లీహిల్స్‌లోని పబ్‌లు, క్లబ్‌లలో డ్రగ్స్ సప్లై పెంచిన ఘనత కేటీఆర్‌దని విమర్శించాడు. కేటీఆర్‌ను జైల్లో వేయకపోతే సీఎం రేవంత్ రెడ్డి నూటికి నూరు శాతం అమ్ముడుపోయినట్లేనని అన్నాడు.

శుక్రవారం (జనవరి 23) కోరుట్ల పట్టణంలో పలువురు వ్యాపారవేత్తలు, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎంపీ అర్వింద్ సమక్షంలో బీజేపీలో జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాళేశ్వరం పేరుతో కోట్లు మింగింది ఎవరు..? ఢిల్లీ లిక్కర్ స్కామ్ చేసింది ఎవరు..? ఫార్ములా ఈ కార్ రేస్ స్కామ్ చేసిందెవరు..? ఫోన్ ట్యాపింగ్ చేయించిందెవరు..? పదేళ్లు తెలంగాణను దోచుకున్నది ఎవరని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో జరిగిన అవినీతి అక్రమాల్లో కేటీఆర్ హస్తం లేకుంటే ఆయన కాలు ఉందా లేక కేసీఆర్ ముక్కు ఉందా అని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇక్కడ కంపెనీలనే దావోస్ తీసుకెళ్లి అక్కడ ఫొటోలు దిగుతున్నాడని.. తెలంగాణకు పెట్టుబడులు వచ్చిందేమి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డిని సొంత పార్టీ తీవ్రంగా అవమానిస్తోందని అన్నారు. కష్టకాలంలో పార్టీ కోసం నిలబడ్డ జీవన్ రెడ్డిని ఈ వయసులో ఇబ్బంది పెట్టడం భావ్యం కాదని, ఆయనను కూర్చోబెట్టి మాట్లాడి సమస్య పరిష్కరించాలన్నారు. ఇక ఎమ్మెల్సీ ఎల్ రమణ, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ ఏ పార్టీలో ఉన్నారో వారికి కూడా తెలియదని ఎద్దేవా చేశారు. రైతులకు లాభం చేకూర్చడానికి పసుపు బోర్డు ప్రణాళిక బద్ధంగా పని చేస్తుందని తెలిపారు.

# మా వైపు నుంచి ప్రయత్నిస్తున్నాం... బ్యాంకర్లు కూడా సహకరించాలి

- మొదటి పేజి తరువాయి

బ్యాంకర్లు కూడా అదే నమ్మకంతో ముందుకెళ్లాలని సూచించారు.

**రైతులకు, డ్వాక్రా మహిళలకు దన్ను**

వ్యవసాయ రంగానికి సంబంధించి ఇప్పటివరకు రూ. 2.96 లక్షల కోట్ల రుణాలు ఇచ్చినట్లు బ్యాంకర్లు వెల్లడించారు. అయితే, కౌలు రైతులకు, ప్రకృతి సేద్యానికి మరింత ప్రోత్సాహం అందించాలని సీఎం కోరారు. "డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసిన విధంగానే, ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లను (ఎఫ్‌పీఓ) తీర్చిదిద్దాలి. వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్ ప్రెన్యూయర్ విధానంతో ముందుకెళుతున్నాం. రాష్ట్రంలో ఏ ఒక్కరూ ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లే పరిస్థితి రాకూడదు" అని సీఎం స్పష్టం చేశారు. అలాగే, డ్వాక్రా గ్రూపుల బ్యాంక్ ఖాతాలపై ప్రస్తుతం 15 రకాల ఛార్జీలు వేస్తున్నారని, వీటిని తగ్గించి మహిళలకు ఊరట కల్పించాలని బ్యాంకర్లను ఆదేశించారు.

**ఇన్నోవేషన్ హబ్‌కు బ్యాంకుల క్యూ**

రాష్ట్రంలో స్టార్టప్‌ల ప్రోత్సాహానికి ఏర్పాటు చేస్తున్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు బ్యాంకులు పెద్ద ఎత్తున మద్దతు తెలపడంపై సీఎం హర్షం వ్యక్తం చేశారు. అమరావతిలోని ప్రధాన హబ్‌కు యూనియన్ బ్యాంక్, రాజమండ్రికి ఎస్బీఐ, అనంతపురానికి కెనరా బ్యాంక్, విశాఖకు పంజాబ్ నేషనల్ బ్యాంక్, తిరుపతికి ఇండియన్ బ్యాంక్, విజయవాడకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులు సహకారం అందిస్తున్నాయని బ్యాంకర్లు తెలిపారు. లీడ్ బ్యాంకుగా వ్యవహరిస్తున్న యూనియన్ బ్యాంక్, తన సీఎస్ఆర్ నిధుల నుంచి రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు రూ. 10 కోట్లు విరాళం ప్రకటించింది.అమరావతిని ఫైనాన్స్ హబ్‌గా మార్చేందుకు బ్యాంకులు తమ కార్యాలయాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సీఎం కోరారు. భూ రికార్డుల ప్రక్షాళన, క్యూఆర్ కోడ్ ఆధారిత పట్టాదార్ పాస్ పుస్తకాల జారీ ప్రక్రియను వివరించిన సీఎం, బ్యాంకులు కూడా ఖాతాల నిర్వహణలో క్యూఆర్ కోడ్ విధానాన్ని పరిశీలించాలని సూచించారు. ఇకపై జరిగే ఎస్ఎల్బీసీ సమావేశాలకు జిల్లాల కలెక్టర్లను కూడా ఆహ్వానించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు పయ్యావుల కేశవ్, కొండపల్లి శ్రీనివాస్, సీఎస్ విజయానంద్, వివిధ బ్యాంకుల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకోండి

కేంద్ర ప్రభుత్వంపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు. ఏపీకి ఆర్థికసాయం చేయడంలో, అమరావతికి రాజధాని హోదా కల్పించడంలో కేంద్రం తాత్సారం చేస్తోందని మండిపడ్డారు. రాష్ట్రానికి ఎంతో అన్యాయం జరుగుతోందని అన్నారు. కేంద్రాన్ని అభ్యర్థించడం కంటే... కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకోవడమే బెటర్ అని చెప్పారు.కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు, నిధులు రావడం లేదని షర్మిల అన్నారు. ఇలాంటి సమయంలో ప్రధాని మోదీకి మద్దతుగా నిలవాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. రాష్ట్రానికి పూర్తిగా అన్యాయం జరగక ముందే కేంద్ర ప్రభుత్వంతో పోరాడాలని సూచించారు.పేద ప్రజల ఉపాధిని నిర్వీర్యం చేసే జాతీయ ఉపాధి హామీ కొత్త చట్టానికి మద్దతు ఇవ్వడం దారుణమని అన్నారు. కొత్త చట్టంతో రాష్ట్రాలపై పెను ఆర్థిక భారం పడుతుందని చెప్పారు.

# ఇరాన్ పై కమ్ముకుంటున్న యుద్ధ మేఘాలు...

మధ్యప్రాచ్యంలో మరోసారి యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయా? అంటే అవుననే సంకేతాలు వెలువడుతున్నాయి. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో పాల్గొన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఇరాన్ లక్ష్యంగా మరోసారి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఇరాన్ తమ అణు కార్యక్రమాన్ని పునరుద్ధరిస్తే, అమెరికా నుంచి మరోసారి భీకర దాడులను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన స్పష్టం చేశారు. అణు ఆయుధాల తయారీకి ఇరాన్ ప్రయత్నిస్తే సహించేది లేదని, అవసరమైతే సైనిక చర్యకు వెనుకాడబోమని ట్రంప్ తేల్చిచెప్పారు.

**సైనిక మోహరింపుతో ఉద్రిక్తత**

ట్రంప్ హెచ్చరికలకు తగ్గట్టుగానే క్షేత్రస్థాయిలో అమెరికా సైనిక కదలికలు వేగవంతమయ్యాయి. అత్యాధునిక యుఎస్ఎస్ అబ్రహం లింకన్ ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ స్ట్రైక్ గ్రూప్‌ను అమెరికా అరేబియన్ సముద్రం/పర్షియన్ గల్ఫ్ దిశగా తరలిస్తోంది. దీనికి తోడు ఎఫ్-15ఈ స్ట్రైక్ ఈగల్ జెట్‌లు, గగనతలంలోనే ఇంధనం నింపే కేసీ-135 ఎయిర్‌క్రాఫ్ట్‌లను అమెరికా సిద్ధం చేసింది. ఇరాన్ క్షిపణి దాడులను సమర్థంగా ఎదుర్కొనేందుకు థాడ్ (టీహెచ్ఏఏడీ), పేట్రియాట్ వంటి శక్తివంతమైన యాంటీ మిస్సైల్ సిస్టమ్స్‌ను మధ్యప్రాచ్యంలో మోహరించారు. ఇజ్రాయెల్, ఖతార్ వంటి మిత్రదేశాల్లో కూడా రక్షణ వ్యవస్థలను అమెరికా మరింత పటిష్టం చేయడం గల్ఫ్ ప్రాంతంలో నెలకొన్న ఉద్రిక్తతకు అద్దం పడుతోంది.

**అణు కేంద్రాలపై ఆందోళన**

గత ఏడాది జూన్‌లో అమెరికా ఇరాన్ అణు కేంద్రాలపై దాడులు జరిపిన సంగతి తెలిసిందే. ఫోర్డో అణు కేంద్రంపై జరిగిన బంకర్ బస్టర్ దాడుల తర్వాత అక్కడి నుంచి సుమారు 400 కిలోల సుసంపన్న యురేనియం అదృశ్యమైందన్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. గత ఏడు నెలలుగా అంతర్జాతీయ అణు శక్తి సంస్థ తనిఖీలు నిలిచిపోవడంతో ఇరాన్ రహస్యంగా అణు ఆయుధాలను తయారు చేస్తోందా అన్న అనుమానాలు బలపడుతున్నాయి.

**శాంతి చర్చలకు అవకాశం ఉందా?**

యుద్ధ వాతావరణం కనిపిస్తున్నప్పటికీ, ట్రంప్ 'బోర్డ్ ఆఫ్ పీస్' అనే కొత్త అంతర్జాతీయ సంస్థను ప్రకటించడం ఆసక్తికరంగా మారింది. గాజా సమస్యతో పాటు ప్రపంచవ్యాప్తంగా శాంతి స్థాపనకు ఈ సంస్థ కృషి చేస్తుందని ఆయన చెప్పారు. అయితే, ఇరాన్ తన ప్రాక్సీల ద్వారా హార్ముజ్ జలసంధిలో నౌకలను అడ్డుకోవడం లేదా ప్రతీకార దాడులకు దిగడం వంటివి చేస్తే పరిస్థితి చేజారిపోయే ప్రమాదం ఉంది. ఇజ్రాయెల్ కూడా తమ ఐరన్ డోమ్, అరో సిస్టమ్స్‌తో అప్రమత్తంగా ఉంది. మొత్తానికి ట్రంప్ మాటల్లో బెదిరింపులు ఉన్నప్పటికీ, చర్చలకు కూడా దారులు తెరిచే ఉంచినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.

# ట్రంప్ వ్యాఖ్యలు పూర్తిగా అబద్ధం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ఇరాన్ ఖండించింది. తన జోక్యం వల్లే ఇరాన్‌లో 800 మందికిపైగా నిరసనకారుల ఉరిశిక్షలు ఆగిపోయాయని ట్రంప్ పేర్కొనడంపై ఇరాన్ న్యాయవ్యవస్థకు చెందిన అగ్ర ప్రాసిక్యూటర్ మొహమ్మద్ మొవాహెది తీవ్రంగా స్పందించారు. ట్రంప్ వ్యాఖ్యలు పూర్తిగా అబద్ధాలని ఆయన స్పష్టం చేశారు.

నిరసనకారులకు సామూహికంగా మరణ శిక్షలు విధించాలనే నిర్ణయమే ఇరాన్ ప్రభుత్వం ఎప్పుడూ తీసుకోలేదని మొవాహెది తెలిపారు. ఎవరికీ ఉరిశిక్షలు విధించలేదని, అరెస్టయిన వారి సంఖ్య కూడా ట్రంప్ చెప్పినంత పెద్దగా లేదన్నారు. ఈ విషయంలో తప్పుడు వార్తలు, తప్పుదారి పట్టించే ప్రకటనలు ప్రచారం చేయొద్దని అంతర్జాతీయ మీడియాను ఆయన కోరారు.

ఇదే అంశంపై ట్రంప్ గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఇరాన్‌లో వందల మంది నిరసనకారులకు విధించబోయే ఉరిశిక్షలను అమెరికా ఒత్తిడి కారణంగా అక్కడి అధికారులు రద్దు చేశారని వ్యాఖ్యానించారు. తాను జోక్యం చేసుకోకపోయి ఉంటే 800 మందికి పైగా ప్రాణాలు కోల్పోయేవని, తీవ్ర చర్యలు తీసుకుంటామని హెచ్చరించడంతో ఇరాన్ పాలకవర్గం వెనక్కి తగ్గిందని ట్రంప్ తెలిపారు. అయితే, ఈ వ్యాఖ్యలను ఇరాన్ ప్రభుత్వం పూర్తిగా ఖండిస్తూ, అవి వాస్తవానికి దూరమని స్పష్టం చేసింది.

# కేరళలో మార్పు అనివార్యం..

గుజరాత్‌లో బీజేపీ విజయం ఒక నగరం నుంచి ప్రారంభమైందని, అదే తరహా విజయం కేరళలోనూ పునరావృతమవుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఇటీవల తిరువనంతపురం నగరంపాలక సంస్థ ఎన్నికల్లో బీజేపీ సాధించిన అద్భుత విజయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా తిరువనంతపురంలో నిర్వహించిన ర్యాలీలో ప్రసంగిస్తూ, కేరళలో మార్పు అనివార్యమని ఆయన జోస్యం చెప్పారు.కేరళలో అధికారంలో ఉన్న లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్), కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్)ల అవినీతిని అంతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలు రాష్ట్ర రాజకీయ పరిస్థితులను పూర్తిగా మార్చివేస్తాయని ఆయన అన్నారు. ఇప్పటివరకు కేవలం రెండు కూటములను మాత్రమే చూశారని ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్‌లను ఉద్దేశించి విమర్శించారు. ఈ రెండు కూటములు రాష్ట్రాన్ని నాశనం చేశాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.కేరళ ప్రజలు మూడో ప్రత్యామ్నాయం వైపు చూస్తే అభివృద్ధి, సుపరిపాలన సాధ్యమవుతాయని బీజేపీని ఉద్దేశించి అన్నారు. ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్‌ల జెండాలు మాత్రమే వేరని, వారి అజెండా మాత్రం ఒక్కటేనని ఆయన విమర్శించారు. ప్రజల అభివృద్ధికి తోడ్పడే ప్రభుత్వం ఇప్పుడు అవసరమని, ఆ బాధ్యతను బీజేపీ తీసుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు. బీజేపీపై నమ్మకం ఉంచి కేరళ ప్రజలు తమతో కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. "శబరిమలలో జరిగిన బంగారం దొంగతనంపై విచారణ జరిగేలా చూడటం ఈ మోదీ హామీ" అని ఆయన వ్యాఖ్యనించారు.

# భారత బ్యాడ్మింటన్ దశ దిశ మార్చిన క్రీడాకారిణి సైనా

- మొదటి పేజి తరువాయి

ఎంతోమంది భారతీయ యువతలో స్ఫూర్తి నింపిందని, పెద్ద కలలు కనేలా చేసిందని తెలిపారు. మైదానంలో భయం లేకుండా ఎలా పోటీపడాలో నేటి తర్వానికి ఆమె నేర్పించారని అన్నారు.సైనా వదిలి వెళుతున్న ఈ గొప్ప వారసత్వానికి దేశం ఎప్పుడూ రుణపడి ఉంటుందని లోకేశ్ అభిప్రాయపడ్డారు. ఆమె తన తదుపరి జీవితంలోనూ మరిన్ని విజయాలు సాధించాలని, భవిష్యత్తు సాఫీగా సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు నారా లోకేశ్ తన సందేశంలో వెల్లడించారు.

# నా పరిస్థితే ఇలా ఉంటే కార్యకర్తల గతేంటి?

టీడీపీ సీనియర్ నేత, తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి మరోసారి తనదైన శైలిలో వార్తల్లో నిలిచారు. ఈసారి ఏకంగా సొంత పార్టీకి చెందిన హోం మంత్రి వంగలపూడి అనితపైనే ఆయన బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేశారు. తన గన్ లైసెన్సును రెన్యూవల్ చేయడం లేదంటూ మంత్రి తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు లేఖలు రాసినా హోం మంత్రి పట్టించుకోవడం లేదని, ఇది తనను, స్థానిక ఎమ్మెల్యేను అవమానించడమేనని ఆయన ఆరోపించారు.ఈ సందర్భంగా జేసీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. "నాకు ఈ రోజు గన్‌మెన్లు లేరు. హోం మంత్రికి ఎన్నిసార్లు లెటర్లు రాసినా పట్టించుకోలేదు. మీరు నన్ను, ఎమ్మెల్యేను అవమానిస్తున్నారు. మాకు కూడా బాధలు ఉంటాయి. అనితమ్మా.. ఇది నా తప్పో, నీ తప్పో, పోలీసుల తప్పో తెలియదు కానీ, ఇది ఎమ్మెల్యేకు జరిగిన అవమానం" అని వ్యాఖ్యానించారు.గన్ లైసెన్సులు కూడా రెన్యూవల్ చేసుకోలేని దుస్థితిలో ఉన్నామని జేసీ ఆవేదన వ్యక్తం చేశారు. "నా పరిస్థితే ఇలా ఉంటే ఇక పార్టీ కార్యకర్తల పరిస్థితి ఏమిటి?" అని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ కోసం ఎంతో కష్టపడ్డామని, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక కనీసం తమ వినతులను కూడా పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు.

## మేడారం జాతరపై కేంద్రం ఫోకస్..

- మొదటి పేజి తరువాయి

కేంద్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో మేడారం చుట్టుపక్కల ఉన్న ములుగు, లక్నవరం, మేడారం, తాడ్వాయి, దామరవాయి, మల్లూరు, బొగత జలపాతం వంటి ప్రాంతాల్లో పర్యాటకాన్ని ప్రోత్సహించడం కోసం 'గిరిజన సర్క్యూట్ పేరిట' గతంలో రూ.80 కోట్లతో ఆయా ప్రాంతాల్లో పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడమే కాకుండా పలు అభివృద్ధి పనులను కూడా చేపట్టింది. యునెస్కో గుర్తింపు లభించిన రామప్ప దేవాలయ అభివృద్ధి కోసం రూ.140 కోట్లు ఖర్చుచేస్తోంది. అమ్మవా ర్లకు బంగారం (బెల్లం) సమర్పించి మొక్కులు తీర్చుకోవడానికి రాష్ట్రం నలుమూలల నుంచి, చుట్టుపక్కల రాష్ట్రాల నుంచి వచ్చే భక్తుల సౌక ర్యార్థం జాతర జరిగే నాలుగు రోజుల పాటు, దక్షిణ మధ్య రైల్వే శాఖ 30 ప్రత్యేక రైళ్లను కూడా నడుపుతోంది.

## అమెరికా టారిఫ్‌లపై కనీసం నోరెత్తరు

- మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా ఫ్యాక్టరీ యాజమానితో మాట్లాడాడు. వ్యాపారం ఎలా సాగుతుంది.. అమెరికా సుంకాలు ఏ మేర ప్రభావం చూపుతున్నాయని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ యాజమాని మాట్లాడుతూ.. వస్త్ర పరిశ్రమ శ్రమతో కూడుకున్నదని.. దేశంలో వ్యవసాయం తర్వాత రెండవ అత్యధిక మందికి ఉపాధి కల్పిస్తుందని అన్నారు. గతంలో అమెరికా నుంచి పెద్ద ఎత్తున ఆర్డర్లు ఉండేవని, 50 శాతం సుంకాల తర్వాత ఆర్డర్లు లేక వ్యాపారం డీలా పడిపోయిందని.. సుంకాలు ఇంకా పెరిగితే పరిశ్రమలు మూతపడిపోతాయని రాహుల్ గాంధీతో చెప్పాడు. ఈ మేరకు వస్త్ర పరిశ్రమను సందర్శించిన వీడియోను రాహుల్ గాంధీ శనివారం (జనవరి 23) సోషల్ మీడియాలో పోస్ట్ చేసి కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోడీని లక్ష్యంగా విమర్శలు గుప్పించారు.

"అమెరికా 50 శాతం సుంకాలు, యూరప్‌లో ధరలు తగ్గడం, బంగ్లాదేశ్, చైనా నుండి తీవ్రమైన పోటీ కారణంగా భారత వస్త్ర పరిశ్రమ.. వస్త్ర ఎగుమతిదారులు తీవ్రంగా దెబ్బ తింటున్నారు. ఇది ఉద్యోగాలపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతోంది. -పరిశ్రమలు మూతపడుతున్నాయి. మొత్తం వస్త్ర రంగంలో గందరగోళం ఉంది. భారత వ్యాపారాలు, భారతీయ కార్మికులకు ప్రాధాన్యతనిచ్చే అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని భారతదేశం పొందడం అత్యవసరం" అని రాహుల్ పేర్కొన్నాడు. కేంద్రం సుంకాల సమస్యను పరిష్కరించకపోవడంతో వస్త్ర వ్యాపారులు తీవ్రంగా దెబ్బ తింటున్నారని.. 4.5 కోట్లకు పైగా ఉద్యోగాలు, లక్షలాది వ్యాపారాలు ప్రమాదంలో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోడీ అమెరికా సుంకాలపై నోరు మెదపడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ ఇకనైనా ఈ విషయంపై దృష్టి పెట్టాలని సూచించారు.

## జగన్ ఫొటోను తీసేయడం తప్ప కూటమి ప్రభుత్వం చేసిందేమీ లేదు

- మొదటి పేజి తరువాయి

సమగ్ర భూ సర్వేనే ఇప్పుడు చంద్రబాబు అనుసరిస్తున్నారని అన్నారు. తాడేపల్లిలో మీడియాతో మాట్లాడిన పేర్ని నాని.. జగన్ హయాంలో ఇచ్చిన పాస్‌బుక్‌లపై మంత్రి అనగాని పచ్చి అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సర్వే చేసి ఒక్క కొత్త పాస్‌బుక్ అయినా ఇచ్చిందా అని ప్రశ్నించారు. జగన్ హయాంలో ఇచ్చిన పాస్‌బుక్‌లను తీసుకుని, కేవలం అందులో ఉన్న జగన్ ఫొటోను తీసేయడమే తప్ప ప్రభుత్వం చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. రెవెన్యూ మంత్రికి రెవెన్యూ వ్యవస్థపై కనీస అవగాహన ఉందా అని నిలదీశారు.1995లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి రైతుల ఇబ్బందులపై ఎప్పుడైనా ఆలోచన చేశారా అని ప్రశ్నించారు. తక్కెళ్లపల్లిలో కూటమి ప్రభుత్వం ప్రారంభించిన సర్వే ఎందుకు ముందుకు సాగడం లేదని నిలదీశారు. జగన్ చేపట్టిన సమగ్ర భూ సర్వేలో ఎలాంటి లోపాలు లేవని, ఆ సర్వేనే ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఫాలో అవుతోందని అన్నారు.జగన్ హయాంలో ఆరు వేల గ్రామాల్లో సమగ్ర భూ సర్వే పూర్తయిందని గుర్తు చేశారు. ఆ సర్వేకు ఉపయోగించిన పరికరాలే ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం వినియోగిస్తోందని తెలిపారు. సర్వే ఆఫ్ ఇండియా, రెవెన్యూ శాఖ కలిసి ఏపీలో ఆధునిక సాంకేతికతతో భూ సమగ్ర సర్వే నిర్వహించిందన్నారు. డ్రోన్ ఫ్లై డేటా, ఓఆర్ఐ కాపీలు, శాటిలైట్ లింక్ వంటి అత్యాధునిక సాంకేతికతతో జగన్ ప్రభుత్వం చేపట్టిన భూ సర్వే ప్రపంచంలోనే అద్భుతమైనదని పేర్ని నాని స్పష్టం చేశారు.

# అగ్నివీర్ - వాయు ఉద్యోగాలకు ధరఖాస్తుల ఆహ్వానం

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 23**

భారత రక్షణ శాఖ త్రివిధ దళాల రిక్రూట్మెంట్ లో విప్లవాత్మకమైన సంస్కరణలకు శ్రీకారం చుడుతూ ఇటీవల నూతనంగా ప్రవేశపెట్టిన అగ్నిపథ్ పథకం లో భాగముగా భారత ఆర్మీ నందు అగ్నివీర్ వాయు సేన లో వివిద కేటగిరిలలో నియమకాల కొరకు భారత వాయుసేన, భారత ప్రభుత్వం వారు ప్రకటన జారిచేసినారని, అందుకు అర్హులైన యువత నుండి ఆన్ లైన్ ద్వారా 12 జనవరి, 2026 నుండి 01 ఫిబ్రవరి, 2026 వరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తోందని స్టెప్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి పి. శ్రీమన్నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉద్యోగ నియామకాలకు వ్రాతపరిక్షను అన్లైన్ ద్వారా నిర్వహించడం జరుగుతుందని, ఈ వ్రాత పరీక్ష మొదటిసారిగా తెలుగులో నిర్వహించుచున్నారని, అదేవిధంగా ఎన్సీసీ ఏ,బి,సి సర్టిఫికేట్ లు ఉన్నవారు, క్రీడాకారులకు ప్రత్యక బోనస్ మార్కులు ఉండునని, అలాగే ఐటీఐ/డిప్లమా చేసిన వారు అగ్నివీర్ టెక్నికల్ విభాగానికి అర్హులు అని తెలియచేశారు. కావున జిల్లా లోని ఆసక్తి గల, జనవరి 1, 2006 నుండి జులై 1, 2009 జన్మించిన యువకులు ఫిబ్రవరి 1, తేదీ 2026 లోపు https://iifrecruitment.edcil.co.in వెబ్ నందు సైట్ దరఖాస్తు చేసుకోవలసినదిగా సదరు నియామక వివరములను పై వెబ్ సైట్ నందు తెలుసుకొనవచ్చునని, ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని యువత తమ భవితకు మార్గం సులభం చేసుకోనవలసినదిగా కోరారు.

# పెన్ పవర్

MARKAPURAM మార్కాపురం

## మార్కాపురం - ప్రకాశం

# నారా లోకేష్ విద్యాశాఖ మంత్రి అవ్వడం విద్యార్థుల అదృష్టం

## -ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు -ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల క్రీడా వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి










**కందుకూరు పెన్ పవర్, జనవరి 23**

ఎంతో ప్రతిష్టాత్మకమైన విద్యా శాఖ కు నారా లోకేష్ బాబు మంత్రి కావడం విద్యార్థులు అదృష్టమని స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. పట్టణంలోని పామూరు రోడ్ నందు బి. ఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలింపియాడ్ స్కూల్ స్పోర్ట్స్ క్యాంపస్ లో శుక్రవారం జరిగిన 12 వ వార్షికోత్సవ క్రీడా వేడుకలకు ముఖ్యఅతిథిగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలకు చదువుతో పాటు మానసిక ఉల్లాసం,క్రీడలు ఎంతో ముఖ్యమని జిల్లా స్థాయి లో ఉన్నత విద్యాసంస్థల్లో ఒకటైన బి ఆర్ ఆక్స్ ఫర్డ్ మరింత ఎదగాలని ఆకాంక్షించారు. పేద,మధ్యతరగతి విద్యార్థులకి ఉన్నత విద్య ను అందించాలని ఎమ్మెల్యే సూచించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలు చేపడుతున్నారని, దేశంలోనే ఏపీని అగ్రస్థాయిలో నిలిపేందుకు తీవ్ర కృషి చేస్తున్నారని అన్నారు. లోకేష్ విద్యాశాఖ మంత్రి అవడం విద్యార్థుల అదృష్టం అని అన్నారు. అనంతరం విద్యార్థులందరూ నారా లోకేష్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ తాము విద్యాసంస్థలను పెట్టింది ఆశ కోసం కాదని ఓ ఆశయం కోసమని, విద్యార్థుల కు మంచి విద్య ను అందించడంతోపాటు మానసిక ఉల్లాసం పెంపొందించడానికి కృషి చేస్తామన్నారు. ఎన్ సి సి ని ఆక్స్ఫర్డ్ విద్యా సంస్థలలో పాఠశాల నుండి డిగ్రీ కళాశాల వరకు ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కర రావు,బి.నరేంద్ర బాబు, పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్,తదితర ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంత మోసం..ఎంత దగా

# జగన్‌ని జాతి క్షమించదు...

### నేడు శంకుస్థాపన చేయబోతున్న పనులకు..

### పూర్తయిందని ప్రారంభోత్సవాలు చేయడం ఎంత విడ్డూరం?

### జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు..









**పెద్ద దోర్నాల పెన్ పవర్ డిసెంబర్ 23**

పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి జగన్ చేసిన మోసాన్ని దగాని రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ మరువరని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తరు. మండల పరిధిలోని కొత్తూరు సమీపంలోని పూల సుబ్బయ్య వెలిగొండ ఫీడర్ కెనాల్ కు చంద్రబాబు భూమి పూజ చేయబోతుంటే, నాడు పూర్తయినట్లుగా జగన్ జాతికి అంకితం చేయటం ఎంత విడ్డూరమో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు టన్నెల్, ఫీడర్ కెనాల్ పనులను మంత్రి నిమ్మల రామానాయుడు శుక్రవారం పరిశీలించారు. ఫీడర్ కెనాల్ వెంట నడుచుకుంటూ లైనింగ్, రిటైనింగ్ వాల్ పనుల ప్రగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడారు. వారం రోజులలో సిఎం చంద్రబాబు పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు పనులను స్వయంగా పర్యవేక్షించి, సమీక్ష జరుపుతారని చెప్పారు. 456 కోట్లతో చేపట్టిన ఫీడర్ కెనాల్ లైనింగ్, 5.3 కి.మీ రిటైనింగ్ వాల్ కాంక్రీట్ పనులకు చంద్ర?బాబు భూమి పూజ చేస్తారని తెలిపారు. ఈఏడాది సీజన్ మొదలయ్యేలోగా నల్లమల సాగర్ రిజర్వాయర్ నింపే లక్ష్యంతో పనులు జరుగుతున్నాయన్నారు5ఏళ్ళ జగన్ పాలనలో టన్నెల్-2లో 745 మీటర్లు బెంచింగ్, 705 మీటర్లు లైనింగ్, మాత్రమే చేశారన్నారు. కూటమి ప్రభుత్వం లో 18నెలల్లోనే 6579 మీటర్ల బెంచింగ్ పనులు, 3644 మీటర్ల లైనింగ్ పూర్తి చేసామన్నారు. గత ప్రభుత్వం 5ఏళ్ళలో బెంచింగ్ 745 మీట?ర్లు చేస్తే, కూటమి ప్రభుత్వం లో 18నెలల్లోనే 6,579 మీటర్లు పూర్తి చేసినట్లు చెప్పారు. డిసెంబర్ లో 504 మీటర్లు, జనవరిలో 312 మీటర్లు, మొత్తంగా 816 మీటర్ల లైనింగ్ పనులు చేశామని ప్రగతిని వివరించారు. వైసిపి ప్రభుత్వం 5ఏళ్ళలో చేసిన లైనింగ్ పనిని, మేం 50 రోజుల్లోనే చేసి చూపించాం.

ఈ వ్యత్యాసాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం నుండి అనుమతులు రాగానే టన్నెల్-2లో టిబిఎం మెషిన్ తొలగింపు పనులు మొదలుపెడతా మన్నారు. ఫీడర్ కెనాల్ లో 10 క్యూసెక్కుల నీరు వెళ్ళినా గట్లు తెగిపోయి, గ్రామాలు మునిగిపోతాయని నిపుణుల కమిటీ చెప్పినా, వైసిపి ప్రభుత్వం పట్టించుకోక పోవడం వారి నిర్లక్ష్య ధోరణికి నిదర్శనం అన్నారు. కూటమి ప్రభుత్వం 456 కోట్లతో ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్ పనులు మొదలుపెట్టి, జూన్ నాటికి పూర్తిచేయబోతున్నట్లు మంత్రి చెప్పారు. నిర్వాసితులకు నష్టపరిహారం అందించిన తరువాతే, వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం అన్నారు. చుక్కనీరు ఇవ్వకుండా,జాతికి అంకితం అంటూ, ప్రకాశం జిల్లా రైతులను మోసం చేసి, జగన్ చరిత్రలో సరిదిద్దుకోలేని తప్పిదం చేశాడని రామానాయుడు విమర్శించారు. మంత్రి నిమ్మల రామానాయుడు తో పాటు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, యర్రగొండుపాలెం టీడీపీ ఇంచార్జ్ ఏరిక్షన్ బాబు, తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ షేక్ మాబు,ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఒంగోలు మరియు మార్కాపురం జాయింట్ కలెక్టర్లు, ప్రాజెక్ట్ ఎస. అబుతలేం, ఈఈ లు, ఏజెన్సీ ల ప్రతినిధులు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## క్రెడిట్ ఉంటేకదా

# క్రెడిట్ చోరీ చేసేది??

### క్రెడిటే లేకపోతే ఇక చోరీ ఎక్కడ!!! -నాటి జగన్ రెడ్డి కి క్రెడిట్ ఉంటేకదా!!

### నాటి వైకాపా ప్రభుత్వం అశోక్ రెడ్డి ఛలోక్తులు

### నేడు అంతర్జాతీయ క్రెడిట్ ఉన్న నాయకుడు ఎవరంటే చంద్రబాబు నాయుడే


### ప్రజా సమస్యలను పరిష్కారం చేయటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం..

### గిద్దలూరు తహసీల్దార్ కార్యాలయంలో ప్రజాదర్బార్

### ప్రజల సమస్యలు తెలుసుకొని అర్జీలు స్వీకరించిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 24**

గత వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని అధోగతి పాల్జేసిందని , ఆర్థికంగారాష్ట్రాన్ని దివాళా తీయించి అప్పుల ఊబిలో డిచిపోయారని , నేడు కూటమి ప్రభుత్వం నాటి పరిస్థితులను చక్కదిద్దుతూ వ్యవస్థలను గాడిలో పెడుతూ రాష్ట్రములోని అభివృద్ధి ని మరోప్రక్క మాటిచ్చిన సంక్షేమం అమలు చేస్తున్నామన్నారు. ఇందుకు సమర్థమైన నాయకత్వం , అపార అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడి తోనే సాధ్యమైయిందని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పేర్కొన్నారు. ఇది ఇలా ఉండగా గత వైకాపా ప్రభుత్వ నాయకుడు కొత్త పల్లవి అందుకుని క్రెడిట్ చోరీ అంటున్నారని, క్రెడిట్ ఉంటేకదా చోరిచేసేది, మీ ప్రభుత్వ హాయాంలో మీకు క్రెడిట్ జమ అయివుంటేకదా చోరీ చేది అని ఛలోక్తులు విసిరారు. మీకు క్రెడిట్ లేదు ఇక చోరీ ఎక్కడ అని అశోకరెడ్డి ప్రశ్నించారు. నేడు అంతర్జాతీయ స్థాయిలో మన సీఎం తో మాట్లడి పెట్టుబడులు పెట్టేందుకు కంపెనీలు క్యూ కడు తున్నారని , అభివృద్ధికి అంబాసిడర్ సీబీఎన్ అన్నారు. ప్రజా సమస్యల ప్రజా వేదిక "ప్రజాదర్బార్" గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గిద్దలూరు పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రజాదర్భార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గిద్దలూరు మండలం, గిద్దలూరు పట్టణ ప్రజలు తమ సమస్యలను అర్జీ రూపంలో తెలియచేశారు. నివాస స్థలాలు, పక్కా గృహాలు దివ్యాంగ పెన్షన్లు, సామాజిక పెన్షన్లు, గ్రామాల్లోని సమస్యల పై ప్రజలు ఎమ్మెల్యేకు అర్జీలు అందచేశారు. అర్జీలను పరిశీలించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కారం చేయాలని ఆదేశించారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజా సమస్యల పరిష్కార దిశగా అడుగులు వేస్తుందని అందులో భాగంగానే ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా వారి సమస్యల పరిష్కారానికి తామున్నామంటూ ప్రజా దర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్య ఉన్న ప్రజాదర్బార్ కార్యక్రమంలో అర్జీ రూపంలో తమకు తెలియజేస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని, ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటామన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో క్రెడిట్ ఉన్న నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడు అని, దావోస్ పర్యటనతో రాష్ట్రానికి పెట్టుబడుల పరంపర కొనసాగుతుందని, ఎటువంటి క్రెడిట్ లేని జగన్ రెడ్డి క్రెడిట్ గురించి మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. రైతుల పాస్ పుస్తకాల పై, హద్దు రాళ్ళ పై జగన్ రెడ్డి ఫోటోలు, పేర్లు వేసుకొని, రీసర్వేల పేరుతో రైతులను అన్నీ విధాలుగా ఇబ్బందులకు గురి చేసిన ఘనత జగన్ రెడ్డిదే అన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి అభివృద్ధి, సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారం దిశగా పాలనా సాగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ ఆంజనేయరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, జడ్పీటీసీ బుడతా మధుసూదన్, మాజీ సర్పంచ్ దప్పిలి విజయ భాస్కర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశా వలి, పట్టణ కౌన్సిలర్లు, మండల, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.








# క్రీడలపై యువత ఆసక్తి పెంచుకోవాలన్న ఎమ్మెల్యే

## -లోకేష్ జన్మదిన సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ -ఏఎంసీలో ఖాళీస్థలాన్ని గ్రౌండ్ గా మారుస్తామని హామీ

**కందుకూరు పెన్ పవర్, జనవరి 23**

పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో గల ఖాళీ స్థలాన్ని ఆటల కోసం ఉపయోగించేలా ఏర్పాటు చేస్తానని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఏఎంసీ ఆవరణలో తెలుగు యువత ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించగా, ఎమ్మెల్యే నాగేశ్వరావు ముఖ్యఅతిథిగా పాల్గొని బహుమతులు అందించారు. టోర్నమెంట్ నిర్వహించిన యువకులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ అభిమాన నాయకుడు లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఇలాంటి పోటీలు నిర్వహించడం మంచి కార్యక్రమమని అన్నారు. పుట్టినరోజు కూడా విదేశాల్లో ఉండి, రాష్ట్రం కోసం కష్టపడుతున్న లోకేష్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. చిన్న వయసులోనే లోకేష్ రాష్ట్ర అభివృద్ధి బాధ్యతలను నెత్తిన ఎత్తుకున్నారని, గొప్ప ఆలోచనలు, భవిష్యత్తు వైపు చూపు కలిగిన నాయకుడిగా ఎదిగారని ప్రశంసించారు. కందుకూరు పట్టణంలో మినీ స్టేడియం ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన టీంకు 55,516 రూపాయలు, రెండవ టీంకు 35,116 రూపాయల నగదు



బహుమతులను ఎమ్మెల్యే అందించారు. యువత ఆటలకు ప్రాధాన్యమిస్తే మానసిక శారీరిక ఉల్లాసం కలుగుతుందని క్రీడాకారులకు ఎమ్మెల్యే సూచించారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్వయంగా బ్యాట్ పట్టి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, జనసేన పట్టణ అధ్యక్షులు కల్లగుంట కళ్యాణ్, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి



మధుబాబు, రాష్ట్ర ఏపీడబ్ల్యుఐడిసి కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, పార్టీ నాయకులు నార్నే రోశయ్య, ఉప్పుటూరి శ్రీనివాసరావు, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, చదలవాడ కొండయ్య, షేక్ రూబీ, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, కూనం నరేంద్ర, నాదెళ్ల వెంకట రమణయ్య, షేక్ మున్న, షేక్ సలాం, ముచ్చు శ్రీను, మురారిశెట్టి సుదీర్, టోర్నమెంట్ నిర్వాహకులు రావి రాము, పి షాకత్ అలీ, ఎస్ కొండయ్య ఇతర నాయకులు పాల్గొన్నారు.

# పొదిలి ఆర్టీసీ డిపోలో ఉచిత వైద్య శిబిరం




**పొదిలి, పెన్ పవర్, జనవరి 23**

పొదిలి పట్టణంలోని ఆర్టీసీ డిపో ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొదిలి, ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన వైద్యాధికారులతోపాటు పొదిలి ఆర్టీసీ డిపో మేనేజర్ వి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు అద్దంకిలో వైఎస్ఆర్సీపీ విస్తృత స్థాయి సమావేశం

**అద్దంకి ఆర్సి ఇంచార్జ్, పెన్ పవర్ జనవరి 23:**



అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వేదికగా శనివారం ఉదయం 10:30 గంటలకు పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశం జరగనుంది. పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాపట్ల జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు డాక్టర్ మేరుగు నాగార్జున, ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిశీలకులు బత్తుల బ్రహ్మానంద రెడ్డి, బాపట్ల పార్లమెంట్ పరిశీలకులు మరియు ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు హాజరుకానున్నారు. అలాగే అద్దంకి మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ వై.వి. భద్రా రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు కె.వి. ప్రసాద్ కూడా పాల్గొంటారని పార్టీ వర్గాలు తెలిపాయి. కావున ఈ సమావేశానికి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వివిధ హోదాల్లోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని అద్దంకి వైసిపి సమన్వయకర్త డాక్టర్ అశోక్ కుమార్ కోరారు.

# పొదిలిలో ఓటర్ల దినోత్సవ ర్యాలీ




**పొది లి, పెన్ పవర్, జనవరి 23**

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పొదిలిలో ఓటర్ల ర్యాలీ జరిగింది. శుక్రవారం నాడు స్థానిక రెవెన్యూ కార్యాలయం నుండి పట్టణంలోని చిన్న బస్టాండ్, పెద్ద బస్టాండ్ ల వరకు ర్యాలీ నిర్వహించారు. మండల రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఓటర్ల దినోత్సవం ర్యాలీ అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో మానవహారం నిర్వహించడంతోపాటు ఓటు హక్కు పై ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తహసిల్దార్ షేక్ షాజిదా, ఆర్ ఐ నరసింహారావు, వీఆర్వో కే సుబ్బారావు తో పాటు పలువురు వీఆర్వోలు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పొదిలిలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**పొదిలి, పెన్ పవర్, జనవరి 23**

పొదిలిలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి, ముఖ్యమంత్రి తనయుడు నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం సాయంత్రం రాష్ట్ర టిఎనసఫ్ ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో వేడుకలు ఎంతో అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో లోకేష్ బర్తడే కేక్ ను కట్ చేసి, కార్యకర్తలకు పంచిపెట్టారు. అలాగే పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి, తెలుగుదేశం నాయకులు తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులతోపాటు కార్యకర్తలు కూడా అధికంగా పాల్గొన్నారు.



# ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలి





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 23**

రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సాధించడం ద్వారా వాటిని నియంత్రించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. శుక్రవారం ఆయన అధ్యక్షతన ప్రకాశం భవనంలో రహదారి భద్రత జిల్లా కమిటీ సమావేశం జరిగింది. జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాలు, వాటికి దారి తీసిన పరిస్థితులు, నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజుతో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న 22 ప్రాంతాలను గుర్తించినట్లు అధికారులు ఈ సందర్భంగా వివరించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ రహదారి భద్రతకు సంబంధించిన వివిధ శాఖల ఉన్నతాధికారులతో కమిటీని ఏర్పాటు చేసి ఈ ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నెలరోజులపాటు ప్రత్యేక విజిలెన్స్ ఉండాలన్నారు. స్పీడు గన్స్ ద్వారా వాహనాల వేగాన్ని గమనించి, పరిమితికి మించిన స్పీడుతో వెళ్తున్న వాహనాలపై జరిమానా విధించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రకాశం జిల్లాలో రోడ్డు భద్రతకు అధికార యంత్రాంగం తీసుకుంటున్న చర్యలపై వాహనదారులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులకు అవసరమైన సత్వర వైద్య సహాయంతో పాటు వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ఐరాడ్ యాప్ ను సమర్థంగా వినియోగించాలన్నారు. ఎస్పీ మాట్లాడుతూ జాతీయ రహదారుల్లో బ్లాక్ స్పాట్స్ పై దృష్టి సారించాలన్నారు. జాతీయ రహదారుల్లోకి సర్వీస్ రోడ్లు కలుస్తున్న చోట ప్రమాదాల నివారణకు మిర్రర్లు, రిఫ్లెక్టర్లు, స్పీడ్ బ్రేకర్లు వంటివి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. వాహనాలను జాతీయ రహదారులపైనే నిలపకుండా చూసేందుకు ఆయా మార్గాలలో ప్రభుత్వం కల్పించిన వాహనాల నిలుపుదల ప్రదేశాలు, ఇతర సౌకర్యాల గురించి టోల్గేట్ల వద్ద వాహనదారులకు మైకుల ద్వారా అవగాహన కల్పించాలన్నారు. ఈనెల 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో తమ వంతు బాధ్యత నిర్వహిస్తామంటూ ఈ సమావేశంలో పాల్గొన్న అధికారులతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో డిటిసి సుశీల, మార్కాపురం ఆర్టీవో శ్రీ చందన, రోడ్లు భవనాల శాఖ సూపరిండెంట్ ఇంజనీర్ రవి నాయక్, డి ఎంహెచ్వో వెంకటేశ్వర్లు, డి.సి.హెచ్.ఎస్. శ్రీనివాస నాయక్, ఏపీఎస్ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సత్యనారాయణ, జాతీయ రహదారుల సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్, అన్ని మున్సిపాలిటీల కమిషనర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు నివాళులర్పించిన బిజెపి నేతలు




**పామూరు, పెన్ పవర్, జనవరి 23**

ఆజాద్ హింద్ ఫౌజ్ ను స్థాపించి ఆంగ్లేయుల మీద వీరోచితంగా పోరాడిన విప్లవ వీరుడు, స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా శుక్రవారం పట్టణంలోని భారతీయ జనతా పార్టీ మండల కార్యాలయంలో మండల అధ్యక్షులు ఉమ్మడిశెట్టి శ్రీను అధ్యక్షతన బిజెపి సీనియర్ నాయకులు కొండిశెట్టి రమణయ్య బిజెపి నేతలతో సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు మాట్లాడుతూ మీరు రక్తాన్ని ఇవ్వండి -నేను మీకు స్వాతంత్ర్యం ఇస్తాను అని చెప్పి దేశ ప్రజలందరిని స్వతంత్ర ఉద్యమం వైపు నడిపిన దేశభక్తుడు, దేశం నాకేమి ఇచ్చింది అని కాదు, దేశానికి మనం ఏమి ఇస్తున్నాం అనే ప్రేరణ తో ఆజాద్ హింద్ ఫౌజ్ పేరుతో సైన్యాన్ని స్థాపించి బ్రిటిష్ ముష్కరులకు ముచ్చెమటలు పట్టించిన ధీశాలి. అతను ఇచ్చిన నినాదమే నేటికి మనం ఉచ్చరించే "జై హింద్" జన్మదినమే కాని మరణదినం లేని మృత్యుంజయుడు మన నేతాజి సుభాష్ చంద్ర బోస్ అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి పెరమన విజయ్ కుమార్ చారి, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు జాజం సుబ్బయ్య, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సింగరాజు శివకృష్ణ, మండల బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షులు ద్రోణాదుల చరణ్, మండల బిజెపి ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి గంగనపల్లి హరి బిజెపి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# బిసి బాలికల హాస్టల్‌లో వసంత పంచమి సరస్వతి దేవికి ప్రత్యేక పూజ

## టెన్త్ విద్యార్థునుల కు వేదాశీస్సులు -పరీక్ష ప్యాడ్స్, పెన్నుల పంపిణీ





**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 24**

గిద్దలూరు లోని ప్రభుత్వ బిసి బాలికల హాస్టల్ లో మాఘ మాసం తొలి శుక్రవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఇరువురు అర్చకులు హాస్టల్ లోని సరస్వతి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి 10వ తరగతి పరీక్షల కు హాజరుకాబోతున్న విద్యార్థినులకు వేదపండితులచే వేదాశీస్సులు ఇప్పిచారు. అనంతరం విద్యార్థునులకు ఆదజేసే పరీక్ష అట్ట లకు పూజలు, పెన్ లకు పూజలు నిర్వహించి పిల్లలకు పంపిణీ చేశారు. వసతిగృహం లోని విద్యార్థునులకు మిఠాయిలు పంపినిచేశారు. ఈ సందర్భంగా వసతి గృహ సంక్షేమాధికారి పార్వతి బాయ్ మాట్లాడుతూ మార్చిలో జరుగబోవు 10వ తరగతి విద్యార్థునులు ఇష్టపడి ,కష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులై వసతి గృహానికి, బి సి వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ కు మంచి పేరు ప్రతిష్టలు తేవాలన్నారు. జీవితంలో టెన్త్ పరీక్షలు తొలి మెట్టని, ఆతరువాత కాలేజీలకు వెళతారని తెలిపారు. ఇంటర్, నుంచి డిగ్రీ వరకు బిసి హాస్టల్‌లో అవకాశాలు ఉంటాయన్నారు, ప్రభుత్వం కల్పించే సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ విద్యలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. టెన్త్ విద్యార్థునులు ఇంతవరకు చదివింది ఒక లెక్కాయని ఈ పరక్షల సమయంలో చదివేది మరోలెక్కాయన్నారు. టెన్త్ విద్యార్థుల కోసం పాఠశాలల్లో కూడా ప్రత్యేక స్టేడిఅవర్స్ ఏర్పాటు చేస్తున్నారని అక్కడ ఉపాధ్యాయులు మీకోసం ఎంతోకష్టపడి బోధన చేస్తున్నారని , ఈ అవకాశాలను అందిపుచ్చుకుని ముందుకు సాగాలని మంచి ఉత్తీర్ణత శాతం సాధించి పాఠశాలకు, వసతిగృహానికి, ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలన్నారు. వేదపండితులు పిల్లలకు వేదాశీస్సులు అంద జేశారు. ఈకార్యక్రమం లో వసతి గృహ సంక్షేమాధికారి పార్వతి బాయ్ , సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు




**పొన్నలూరు పెన్ పవర్ జనవరి 23**

స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద శుక్రవారం మండల టిడిపి ఉపాధ్యక్షుడు తానికొండ మహేంద్ర ఆధ్వర్యంలో లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ విద్యా రంగంలో ఆయన ఎన్నో విప్లవాత్మకమార్పులు తీసుకొచ్చారని కితాబిచ్చారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తెచ్చేందుకు, ఐటీ సంస్థల స్థాపనకు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కర్ణ కోటిరెడ్డి, మండవ ప్రసాద్, గుమ్మల్ల వెంకట్రావు, అనుమోలు సుధాకర్, మండవ మురళీమోహన్, రాఘవరెడ్డి, రమణారెడ్డి, పిల్లి వెంకట్ నారాయణరెడ్డి, ఉన్నం శ్రీనివాసరావు, రమణయ్య,మన్నెం మల్లికార్జునరావు, పల్లపోతు రమేష్ బాబు, వెంకట్రావు, మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి

## టీడీపీ నియోజకవర్గఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు





**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ జనవరి 23**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నాయకత్వంలొ రాష్ట్రంలొ, అభివృద్ధి వడి వడిగా జరుగుతుందని, విద్యా రంగంలో విప్లవత్మాకంగా మార్పులు తెచ్చారని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు అన్నారు. శుక్రవారం మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు పార్టీ కార్యాలయంలొ ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు కార్యకర్తలతో కేక్ కట్ చేసి రక్తధానం, అన్న ధానం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రియతమ నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం కోసం శ్రమిస్తున్నారని, తండ్రికి తగ్గ తనయుడిగా మంత్రి నారా లోకేష్ ప్రజల కోసం పాటు పడుతున్నారని అన్నారు. యువగళంతో యువతరం మనసు గెలుచుకుని, యువకులను ప్రోత్సహించారని, నేటి యువతకు ఆశకిరణంగా నిలిచారాని అన్నారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధిలొ ప్రధాన భూమిక పోషిస్తూ,పార్టీ కార్యక్రమాలతో పాటు, సేవా కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పడం ఆదర్శ నీయమని అన్నారు. ఈ కార్యక్రమంలొ మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి, పట్టణ అధ్యక్షులు పెరుమాళ్ళ మల్లికార్జున, నాయకులు చేకూరి సుబ్బారావు, వేగినాటి శ్రీనివాస్, తోట మహేష్ నాయుడు, కొత్తమాసు సుబ్రహ్మణ్యం, కందుల నారాయణ రెడ్డి,మైనారిటీ నాయకులు షేక్ మస్తాన్ వలి, షేక్ ఇస్మాయిల్, ఐదు మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హాస్పిటల్ అభివృద్ధికి సహకరించండి

**-ఎమ్మెల్యే ఇంటూరి పిలుపు -పేదలకు కార్పొరేట్ వైద్యం అందాలన్నదే లక్ష్యం**

**-లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఏరియా ఆసుపత్రికి 2.25 లక్షల విలువైన పరికరాలు, వస్తువులు అందజేత**

**-దాతలను అభినందించి, సత్కరించిన ఎమ్మెల్యే ఇంటూరి**





**కందుకూరు పెన్ పవర్, జనవరి 23**

పేదలకు వైద్యపరంగా విశేష సేవలందిస్తున్న కందుకూరులోని ప్రభుత్వ ఏరియా వైద్యశాల అభివృద్ధికి సహకరించాలని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా దాతల సహాయంతో ఆసుపత్రికి పలు రకాల వైద్య పరికరాలు, వస్తువులను ఆయన అందించారు. ఈసీజీ మిషన్, బీపీ మిషన్లు, నెబ్యులైజర్లు, బెడ్లు, స్టాండ్లు, ఇంకా 2.25 లక్షల విలువైన పలు వస్తువులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. కందుకూరు నియోజకవర్గానికి ఇప్పటివరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 10 కోట్ల రూపాయల ఆర్థిక సహాయాలు అందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అభివృద్ధికి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు 50వేల రూపాయలు విరాళాన్ని అందించారు. విరాళాలు అందించిన దాతలు అందరిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఎక్కువ విరాళాలు ఇచ్చిన పట్టణ ప్రముఖులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, బొగ్గవరపు వెంకట నరసింహంలను ఎమ్మెల్యే సత్కరించారు. తనను కలవడానికి వచ్చేవారు తీసుకొస్తున్న శాలువాలు, పూలదండలు ఎవరికి ఉపయోగ పడవని, వాటి బదులుగా ఆసుపత్రి అభివృద్ధికి విరాళాలు, వస్తువులు అందిస్తే బాగుంటుందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇంద్రాణి , ఆర్ యం.ఓ డాక్టర్ వేంకటరెడ్డి, డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ రమాప్రీయ, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు గడ్డం మాలకొండయ్య, మువ్వల భూషయ్య, శిగా తిరుపాలు, మీనా కూమరీ గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, బెజవాడ ప్రసాద్, ముచ్చు శ్రీనివాసరావు, మురారిశెట్టి సుదీర్, ఏరియా హాస్పిటల్ ఆసుపత్రి డాక్టర్లు సిబ్బంది ఇతర నాయకులు పాల్గొన్నారు.

## రిమ్స్‌లో ఎమ్మెల్యే దామచర్ల సేవలకు 10 ఏళ్ళు



**కలెక్టరేట్ ఒంగోలు ,పెన్ పవర్ జనవరి 23**

ఒంగోలు శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ రావు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ (రిమ్స్) లో గత 10 సంవత్సరాలుగా ఎలాంటి అంతరాయం లేకుండా పేద రోగులు, వారి సహాయకులకు ఉచితంగా శుద్ధమైన తాగునీటిని ఏర్పాటు చేసి గురువారం నాటికి 10 ఏళ్ళు నిండాయి. ఈ సందర్భంగా రోగులకు వారి సహాయకులకు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు అన్న సంతర్పణ నిర్వహించారు. 2016 జనవరి 01 న ప్రారంభమైన శుద్ధమైన తాగునీటి వేలాది మంది దప్పిక తీర్చింది. పేదల సేవే పరమావధిగా భావించి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు వారి సహాయకులకు తమ స్వంత నిధులను వెచ్చించి. నీటి ప్లాంట్ ద్వారా గత 10 సంవత్సరాలుగా ఎటువంటి అంతరాయం లేకుండా ఉచితంగా స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తూ రోగ పీడితుల, వారి సహాయకుల అభిమానాన్ని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు చూరగొన్నారు. దామచర్ల సేవలు ఇలాగే కొనసాగాలని, మరెన్నో సేవా కార్యక్రమాలతో ప్రజల హృదయాల్లో నిలిచిపోవాలని ప్రజలు ఆకాంక్షించారు.

## చదువుల తల్లికి విశేష పూజలు



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జనవరి 23**

పట్టణంలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం వసంత పంచమి సందర్భంగా పాఠశాలలోని చదువుల తల్లి సరస్వతి దేవి అమ్మవారికి కనిగిరి వాసవి వనిత క్లబ్ నేతృత్వంలో విశేష పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కలవ విజయలక్ష్మి మాట్లాడుతూ వాసవి వికేఎస్పి క్లబ్, వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో ప్రశంసనీయమని ఆమె అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయలు, వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ దేవకి సత్యవతి, సెక్రెటరీ కందుకూరి మహాలక్ష్మి, కోశాధికారి అయితా నాగమణి, రీజన్ చైర్పర్సన్ రాచర్ల నరేష్ కుమార్, రీజియన్ సెక్రటరీ పైడిమర్రి చిన్న వెంకటసుబ్బయ్య, జోన్ చైర్మన్ వనమా వెంకటేశ్వర్లు, వాసవి క్లబ్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## అనాథ వృద్ధ ఆశ్రమంలో లోకేష్ పుట్టినరోజు వేడుకలు ముత్తుముల క్రిష్ణ కిశోర్



**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 24**

గిద్దలూరు పట్టణంలోనీ పి ఆర్ కాలనీ లోని "సంజీవిని అనాద ఆశ్రమంలో" విద్యాశాఖ మంత్రి "నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమం నిర్వహణ సంస్థ డైరెక్టర్ .రాజశేఖర్ ఏర్పాటు చేసిన వేడుకలో ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి " పాల్గొని పిల్లలతో కలిసి కేక్ కట్ చేశారు అనంతరం వృద్ధులకు స్వయంగా అన్నదానంలో పాల్గొని వడ్డించి వారి యోగ క్షేమాలు , ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు చివరగా ఆశ్రమ నిర్వాహకులు పట్టణ నాయకులు క్రిష్ణ కిశోర్ రెడ్డి ని శాలువా పూల మాలతో ఘనంగా సన్మానించార కార్యక్రమంలో బోయిలపల్లి కిషోర్, పట్టణ అధ్యక్షుడు షేక్ షెహన్ షా వలి, కౌన్సిలర్లు లోక్కు రమేష్, షేక్షా వలి, పట్టణ నాయకులు బిల్లా రమేష్, మండ్ల శ్రీనివాసులు, జిల్లెల సంపత్ కుమార్ రెడ్డి, దూదేకుల దస్తగిరి,పాముల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బల్లికురవ మండలంలో మంత్రి గొట్టిపాటి పర్యటన

**సంఘం గ్రామంలో ఆర్.ఓ ప్లాంట్ ప్రారంభం, విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ**



**అద్దంకి ఆర్సి ఇంచార్జ్, పెన్ పవర్ జనవరి 23:**

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి. రవికుమార్ (బుజ్జి) శనివారం బల్లికురవ మండలంలో పర్యటించనున్నట్లు మంత్రి క్యాంపు కార్యాలయం వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి. ఉదయం 10:30 గంటలకు కూకట్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సంఘం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన నీటి శుద్ధ జల కేంద్రాన్ని మంత్రి ప్రారంభిస్తారు. అనంతరం ఉదయం 10:45 గంటలకు, అదే గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ఉచిత సైకిళ్లను పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. పార్టీ శ్రేణులు, అధికారులు ఈ పర్యటనకు హాజరుకావాలని కోరారు.

## పొదిలి శిశుమందిర్‌లో ఘనంగా వసంత పంచమి వేడుకలు



**పొదిలి, పెన్ పవర్, జనవరి 23**

స్థానిక శిశుమందిర్ పాఠశాలలో శుక్రవారం నాడు ఘనంగా వసంత పంచమి వేడుకలు జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత, జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి మాట్లాడుతూ వసంత పంచమి పండుగ విశిష్టతను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. అలాగే సుభాష్ చంద్రబోస్ జయంతి కూడా అయినందున చంద్రబోస్ జీవిత చరిత్రను, ఆయన స్వాతంత్రం కోసం చేసిన పోరాటాలు తదితర వాటి గురించి క్షుణ్ణంగా వివరించారు. అలాగే విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారా భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదగాలని విజయలక్ష్మి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కామేశ్వరి, సోమిశెట్టి శ్రీదేవి, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ డోజర్ లిఫ్టర్ ప్రారంభం



**కార్పొరేషన్ పెన్ పవర్ , ఒంగోలు జనవరి 23**

సుమారు 22 లక్షల 15 వ ఫైనాన్స్ నిధుల ద్వారా ఒంగోలు నగరపాలక సంస్థ కొనుగోలు చేసిన 50 హెచ్ పి ట్రాక్టర్ డోజర్ లిఫ్టర్ ను ఒంగోలు పార్లమెంట్ శాసనసభ్యులు మాగుంట శ్రీనివాసుల రెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు లు సంయుక్తంగా ప్రారంభించారు. గురువారం ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు నగరపాలక సంస్థ కమీషనర్ కే. వెంకటేశ్వరరావు, ఎంఈ, ఎంహెచ?, ఇతర నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ముత్తుములను మర్యాదపూర్వకంగా కలిసిన ఏజీపీ రంగారెడ్డి

**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 24**

గిద్దలూరు జూనియర్ సివిల్ జడ్జి అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా నియమితులైన ముత్తుముల రంగారెడ్డి శుక్రవారం మధ్యాహ్నం గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గౌ. శాసనసభ్యులు ముత్తముల అశోక్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి, పూలమాల శాలువా వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా నూతనంగా నియమితులైన ఏజీపీ రంగారెడ్డిని ఎమ్మెల్యే అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పాలుగుళ్ళ శేషశయనా రెడ్డి, న్యాయవాదులు మోహన్, తిరుమల ప్రసాద్, పోలీరెడ్డి, నాయక్, పిచ్చయ్య, విజయ్ , టీడీపీ నాయకులు పాలుగుళ్ళ చిన్న శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# గిద్దలూరు - రాజుపాలెం రోడ్డుకు మహర్దశ

**రూ. 4 కోట్ల రూపాయలతో ఆర్.బి డబ్లింగ్ రోడ్డు పనులకు భూమిపూజ**

**దశబ్దాల కాలం నాటి సమస్యకు పరిష్కారం ఎమ్మెల్యే అశోక్ రెడ్డి**





**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 24**

గిద్దలూరు మండలం, గిద్దలూరు శివారు నుండి కోమరోలు రాజుపాలెం గ్రామం వరకు కొన్ని దశాబ్దాలుగా సింగిల్ రోడ్డు, గతుకుల రోడ్డుతో ప్రజలు, ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండే గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి గిద్దలూరు - నరవ - రాజుపాలెం రోడ్డు సమస్యను అనేక మార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి గిద్దలూరు నుండి రాజుపాలెం ఆర్ ఒబి రోడ్డును డబ్లింగ్ రోడ్డుగా అభివృద్ధి చేయాలని రూ. ప్రభుత్వం నుండి రూ. 4 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయించి . శుక్రవారం ఉదయం గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి రోడ్డు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం అభివృద్ధికి చిరునామా అని, గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.నియోజక వర్గం పరిధిలో15 కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బి రోడ్లు వేస్తున్నాం , ఈ ఏడాదిలో పి ఆర్ రోడ్లకు 45కోట్ల తో పనులు చేస్తున్నామన్నారు. అభివృద్ధి కి అంబాసిడర్ సి బిఎన్ అన్నారు కూటమి ప్రభుత్వం అభివృద్ధి కి పెద్దపీటవేస్తుందని పేర్కొన్నారు. అభివృద్ధి గత ప్రభుత్వ హయాంలో కుంటుపడిందని , రోడ్లపై తట్ట మట్టిపోసి గోతులు పూడ్చిన పాపాన పోలేదని అశోక్ రెడ్డి ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం రాగానే అద్వాన్నంగా ఉన్న ఆర్థిక పరిస్థితిని గాడిలో పెడుతూ అభివృద్ధి కి బాటలు వేస్తున్నారన్నారు నేడు రోడ్లకు మహర్దశ పట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండబి డీఈ, ఏఈ, లు, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, జడ్పీటీసీ బుడతా మధుసూదన్, మాజీ సర్పంచ్ దప్పిలి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పాలుగుళ్ళ ప్రతాప్ రెడ్డి, దప్పిలి కాశిరెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్లు దుత్తా బాల ఈశ్వరయ్య, పట్టణ కౌన్సిలర్లు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు చిన్న తరహా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

**కొరిశపాడు, బల్లికురవ మండలాల్లో ముగిసిన ఈ-నారీ, సీఆర్‌పీల శిక్షణ**






**అద్దంకి ఆర్సి ఇంచార్జ్, పెన్ పవర్ జనవరి 23:**

ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో ఉన్న ప్రతి ఒక్కరికీ చేరవేయడంలో ఈ-నారీ, సీఆర్?పీల పాత్ర కీలకమని వక్తలు పేర్కొన్నారు. కొరిశపాడు, బల్లికురవ మండలాల మహిళా సమాఖ్య కార్యాలయాల్లో ఈ-నారీలు, సీఆర్?పీలు, వీఓఏలకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులు శుక్రవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఆయా మండలాల్లో జరిగిన సమావేశాల్లో అధికారులు మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఈ-నారీ వ్యూహాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. సంఘంలోని ప్రతి సభ్యురాలు కేవలం పొదుపుకే పరిమితం కాకుండా, ఏదో ఒక జీవనోపాధిని ఎంచుకుని ఆదాయాన్ని పెంచుకోవాలని, చిన్న తరహా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు.

**జీవనోపాధి, సామాజిక అంశాలు...:** ఆర్థికాభివృద్ధి కోసం మునగ తోటల పెంపకం, చేప పిల్లల పెంపకం, షెడ్ నెట్స్ ఏర్పాటు, వ్యవసాయ పరికరాలు, కోళ్ల పెంపకం వంటి యూనిట్లను స్థాపించుకునే అవకాశం ఉందని వివరించారు. సమాజంలో స్త్రీ, పురుషుల మధ్య ఎటువంటి బేధాలు లేకుండా లింగ సమానత్వం పాటించాలని, మహిళలు రక్తహీనత బారిన పడకుండా పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. సిబ్బందికి చేయవలసిన, చేయకూడని పనుల గురించి వివరించి, అందరి చేత 'మన డబ్బులు - మన లెక్కలు' యాప్?ను డౌన్లోడ్ చేయించారు. కొరిశపాడులో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్యలక్ష్మి, ఏపీఎం మాణిక్యరావు, సీసీలు శ్రీను, సాంబయ్య, బ్రహ్మయ్య, అకౌంటెంట్ సునీత తదితరులు పాల్గొన్నారు. బల్లికురవలో జరిగిన కార్యక్రమంలో ఏపీఎం తూమాటి రాజారావు, సీసీలు పేరయ్య, ప్రమీల, డేవిడ్, ఎఫ్?పీఓ ఫార్మర్ మిత్ర అంజయ్య, మండల సమాఖ్య అధ్యక్షురాలు కె. రమాదేవి, అకౌంటెంట్లు నాగమల్లేశ్వరి, అంకిత తదితరులు పాల్గొన్నారు.

# నట్టల నివారణ మందులు పంపిణీ



**వలేటివారిపాలెం, పెన్ పవర్ జనవరి 23**

పోలినేని చెరువు, శామీరపాలెం గ్రామాల్లో శుక్రవారం పశు ఆరోగ్య శిబిరాలను పశు వైద్యాధికారులు నిర్వహించారు . ఈ కార్యక్రమాన్ని పశుసంవర్ధక శాఖ కందుకూరు ఉప సంచాలకులు డా జి. శ్రీధరరావు ప్రారంభించినారు. ఈ సందర్భంగా గొర్రెలు, మేకలు, దూడలు, పెద్ద పశువులకు నట్టల నివారణ మందులు పంపిణి చేసి ఆయనే స్వయంగా తాపించారు. పశువులకు పశుభీమా పథకం ద్వారా గేదలు, గొర్రెలు, మేకలకు ఇన్సూరెన్స్ చేసుకోవాలని పశుపోషకులకు తెలిపారు. అనంతరం స్థానిక వలేటివారిపాలెం పశువైద్య శాల సహయ సంచాలకులు డా ఇ. చెన్నకేశవులు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ఆర్థిక సహకారం తో హరిత గోపాలం పథకం ద్వారా ఒక ఎకరం వరకు కునుపుల గడ్డి సాగు చేసుకుంటే రెండు సంవత్సరాలకు 66 వేల రూపాయలు ఆధాయం వస్తుందని తెలిపారు. సూపర్ నెపియర్ పశుగ్రాసం సాగు వలన పాల దిగుబడి పెరుగుతుందని పూర్తి రాయితీ తో గడ్డి పెంచుకోవచ్చునని తెలిపారు . ఈ కార్యక్రమంలో పోకూరు పశు వైద్యులు డా యస్. సుధాకర్. ఘట్టమనేని మాలాద్రి, ఘట్టమనేని లక్ష్మీ నరసింహం, మన్నం నరేష్ పశు వైద్య సహాయకులు చౌడయ్య, అశోక్, మౌనిక, వెంకటరావు, దినేష్ మరియు సన్న జీవాల రైతులు, పశు పోషకులు పాల్గొన్నారు.

# లోకేష్ సీఎం కావాలన్నదే మా అందరి కోరిక

- ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు
-ఆయన వెంటే నా ప్రయాణం
-రాష్ట్రం కోసం ఆయన పడుతున్న తపనకు హాట్సాఫ్
-అభివృద్ధిలో లోకేష్ బాబు నిరంతర శ్రామికుడు
-టిడిపి కార్యాలయంలో లోకేష్ పుట్టినరోజు వేడుకలు
-ఎమ్మెల్యే ఇంటూరి ఆధ్వర్యంలో కేక్ కటింగ్
-భారీగా తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేసిన నేతలు, కార్యకర్తలు






**కందుకూరు పెన్ పవర్, జనవరి 23**

నవ శకానికి యువ నాయకుడు ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు దిక్సూచి రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబును ముఖ్యమంత్రిగా చూడాలన్నదే మా అందరి కోరిక అని స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ యువకిశోరం, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 43వ పుట్టినరోజు వేడుకలను కందుకూరులోని టిడిపి కార్యాలయంలో శుక్రవారం పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కేక్ కట్ చేసి లోకేష్ బాబు కు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజవర్గం అన్ని ప్రాంతాల నుంచి పార్టీ నేతలు, కార్యకర్తలు, లోకేష్ గారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరంగా కష్టపడుతున్న లోకేష్ బాబు ముఖ్యమంత్రి కావాలన్నదే పార్టీలో అందరి కోరిక అని అన్నారు. జగన్మోహన్ రెడ్డి దుర్మార్గపు పాలనను అంతం చేయాలన్న ఏకైక లక్ష్యంతో రాష్ట్రంలో లోకేష్ పాదయాత్ర చేశారని ఎమ్మెల్యే తెలిపారు. ఎంతోమందికి రాజకీయంగా అవకాశం కల్పించి, తనతోపాటు అనేకమంది ఎమ్మెల్యేలు కావడానికి కారణం లోకేష్ అని ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. గెలిచినప్పటి నుంచి తమను సొంత అన్నదమ్ముల్లాగా చూసుకుంటున్నారని నాగేశ్వరరావు చెప్పారు. అడగగానే అపాయింట్మెంట్ ఇవ్వడం, చిన్న మెసేజ్ చేసినా వెంటనే స్పందించటం లోకేష్ కు ఉన్న గొప్ప వ్యక్తిత్వాన్ని తెలియజేస్తుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. అభివృద్ధి పనులు కోసం అడగ్గానే నిధులు మంజూరు చేసి పెద్దమనసు చాటుకుంటున్నారని చెప్పారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి అపాయింట్మెంట్ కూడా దక్కని ఎమ్మెల్యేలను మన ప్రాంతంలోనే చూశామని నాగేశ్వరరావు ఈ సందర్భంగా గుర్తు చేశారు. పుట్టినరోజును కుటుంబ సభ్యులతో జరుపుకోకుండా, రాష్ట్రానికి కంపెనీలు తీసుకురావాలన్న ఆలోచనతో విదేశీ పర్యటనలో బిజీగా తిరుగుతున్న యువ దార్శనికుడు లోకేష్ అని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కొనియాడారు. తన రాజకీయ ప్రయాణం లోకేష్ వెంటే సాగుతుందని, ఆయన సారథ్యంలో కందుకూరు నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నిలబెట్టేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలియజేశారు. నారా లోకేష్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని, ఆయన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామిగా నిలవాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయనకు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, రాష్ట్ర ఏపీ ఈడబ్ల్యూఐడిసి కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు అల్లం వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు నార్నే రోశయ్య, గొర్రెపాటి శ్రీనివాసరావు, పిడికిటి వెంకటేశ్వర్లు ఉప్పుటూరి శ్రీనివాసరావు, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, కూనం నరేంద్ర, కల్లూరి శైలజ, పువ్వాడి మౌనిక, దాక్షాయిని, షేక్ మున్నా, ముచ్చు శ్రీను, మురారిశెట్టి శ్రీకాంత్, పల్లపోతు వెంగళరావు, గొర్రెపాటి సాంబయ్య, ముచ్చు వేణు, మేడా మల్లికార్జున, నియోజకవర్గంలోని అనుబంధ సంఘాల అధ్యక్షులు వార్డు, గ్రామ పార్టీ అధ్యక్షులు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మాజీ ఎంపీపీ మృతి

**వలేటివారిపాలెం , పెన్ పవర్ జనవరి 23**



వలేటివారిపాలెం మండల మాజీ ఎంపీపీ ఉన్నం లక్ష్మీనరసింహం (80)అనారోగ్యం తో శుక్రవారం మృతి చెందారు. ఒంగోలు సంఘమిత్ర హాస్పిటల్ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. లక్ష్మీ నరసింహం పోకూరు గ్రామ సర్పంచ్ గా, ప్రకాశం జిల్లా సెంట్రల్ బ్యాంక్ వైస్ చైర్మన్ మరియు వలేటివారిపాలెం మండల ఎంపీపీగా పనిచేశారు. ఈయన మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డికి ముఖ్య అనుచరులుగా వ్యవహరించారు. ఆయన నిస్వార్ధంగా ముక్కుసూటిగా, ప్రజాసేవవే పరమావధిగా రాజకీయాలు నడిపారు. కందుకూరు నియోజకవర్గ రాజకీయాలలో కాంగ్రెస్ మరియు వైసీపీ పార్టీలలో కీలక పాత్ర పోషించారు.వలేటివారిపాలెం మండలం చుండి మోడల్ స్కూలు,పోలినేనిపాలెం కస్తూరిబా పాఠశాల మరియు పోకూరు విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటులో ఆయన పాత్ర ప్రశంసనీయం .ఈయన పెద్ద కుమారుడు ఉన్నం వీరాస్వామి తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. చిన్న కుమారుడు శరత్ వ్యాపార రంగంలోనూ స్థిరపడి ఉన్నారు. లక్ష్మి నరసింహం మృతి మండల ప్రజలను కలిచివేసింది. ఇప్పటి వరకు ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ పలువురు నివాళులు అర్పించారు. అంత్యక్రియలు నేడు (శనివారం) మధ్యాహ్నం 2:గంటలకు పోకూరు గ్రామంలో జరుగునట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## ఆర్డి రామకృష్ణని పరామర్శించిన వైసిపి నాయకులు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి



**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 24**

గిద్దలూరు మున్సిపల్ వైస్ చైర్మన్ ఆర్డి రామకృష్ణ ను వైసిపి ఏపీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి పరామర్శించారు. గుండెకు శస్త్ర చికిత్స చేయించుకొని హైదరాబాదులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆర్డి రామకృష్ణ ను కలిసి పరామర్శించిన ప్రవీణ్ కుమార్ రెడ్డి డాక్టర్లు చెప్పిన సూచనలు పాటిస్తూ త్వరగా కోలుకోవాలని ఆయనకు ప్రవీణ్ కుమార్ రెడ్డి సూచించారు.

## సబ్ కోర్టు ఏపీపిగా వలేటి శ్రీధర్ నాయుడు

**కందుకూరు పెన్ పవర్, జనవరి 23:**



కందుకూరు సబ్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసికూట రీ (ఏపీపీ) గా వలేటి శ్రీధర్ నాయుడు ను నియమిస్తు ప్రభుత్వం ఉత్తర్వులు జారి చేసింది. వలేటివారిపాలెం గ్రామానికి చెందిన శ్రీధర్ నాయుడు పదవ తరగతి వరకు వలేటివారిపాలెం స్కూలులో చదవగా ఇంటర్, డిగ్రీ కందుకూరు టి ఆర్ ఆర్ గవర్నమెంటు కళాశాలలో చదువుకున్నారు. లా డిగ్రీ నెల్లూరు వి. ఆర్ కాలెజిలో పూర్తి చేశారు. ఏపీపీగా తనకు సహకరించిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, రాష్ట్ర మంత్రి డాక్టర్ శ్రీ బాల వీరాంజనేయస్వామి కందుకూరు, బంగోలు న్యాయవాద మిత్రులకు వలేటివారిపాలెం గ్రామస్తులకు ఈ సందర్భంగా శ్రీ ధర్ నాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

## రహదారి భద్రత గీతం ఆవిష్కరణ


**కందుకూరు పెన్ పవర్ జనవరి 23**

37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం కందుకూరు సబ్ కలెక్టర్ డి హిమ వంశీ చే రహదారి భద్రత గీతం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కందుకూరు సబ్ కలెక్టర్ హిమ వంశీ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగి వాహనదారులు మృత్యువాత కు గురికావడం జరుగుతున్న నేపథ్యంలో రహదారి భద్రత గీతం ను రచించి సంగీతాన్ని స్వరపరిచి పాట రూపంలో కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టీవీ నాగలక్ష్మి గీతాలాపన చేయడం ఎంతో హర్షణీయమని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టీవీ నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రజలను చైతన్య పరచడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం వారు నిత్యం రహదారి భద్రత మాసోత్సవాల కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు అని తెలిపారు. అయినప్పటికీ ప్రజలకు ఇంకా రహదారి భద్రత పట్ల అవగాహన కలిగించడానికి రోడ్డు ప్రమాదాలు కొంతమేరకైన తగ్గించడానికి తనవంతు ప్రయత్నంగా రహదారి భద్రతపై స్వయంగా గీతాన్ని రచించి సంగీతాన్ని స్వరపరిచి పాట రూపంలో ప్రజలకు అత్యంత చేరువవటానికి ఒక చిన్న ప్రయత్నంలో భాగంగా ఈ రహదారి భద్రత గీతాన్ని ఆవిష్కరించడం జరిగినది తెలియచేశారు. ఈ యొక్క కార్యక్రమంలో కందుకూరు మున్సిపల్ కమిషనర్ కొర్రపాటి అనూష , మోటర్ వాహనాలను తనిఖీ అధికారి జె అనిల్ కుమార్ , కందుకూరు సి.ఐ షేక్ అన్వర్ బాషా, రవాణా శాఖ, ఆర్టీసీ, నేషనల్ హైవే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## యువత నారా లోకేష్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మన్నే రవీంద్ర**



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ జనవరి 23**

రాష్ట్ర రాజకీయాలలోయువగళం పేరుతొ యువతను చైతన్యవంతం చేసిన, యువనాయకుడు నారా లోకేష్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ మాజీ చైర్మన్ డాక్టర్ మన్నే రవీంద్ర అన్నారు. శుక్రవారం మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను భారీ కేక్ కట్ చేసి ఘణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.నారా లోకేష్ తండ్రి అడుగు జాడలలో నడుస్తూ ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తున్నాడని, రాష్ట్ర అభివృద్ధిలొ కిలక పాత్ర పోషిస్తున్నాడని అన్నారు. తెలుగుదేశం పార్టీ అంటేనే ప్రజలకు నమ్మకమని కూటమి ప్రభుత్వంకు ప్రజల మద్దతు ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలొ మాజీ మారట?్కట్ యార్డ్ చైర్మన్ సీనియర్ నాయకులు చేకూరి ఆంజనేయులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు షేక్ జీలాని, మాజీ మండల పార్టీ అధ్యక్షులు వడ్లముడి లింగయ్య, మాజీ మండల రైతు సంఘం నాయకులు పోతిరెడ్డి రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సమాచారం ఆన్లైన్లో పొందుపరచాలి

**వెలుగు ఏపియం. శేషారెడ్డి**





**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 24**

సమాచారం ఆన్లైన్లో పొందుపరచాలని వెలుగు ఏపీఎం శేషారెడ్డి అన్నారు శుక్రవారం గిద్దలూరు మండలం లోని వెలుగు కార్యాలయంలో ఈనారి /సీఆర్పీ లకు శిక్షణ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఎ పి యం. శేషారెడ్డి మాట్లాడుతూ పొదుపు గ్రూప్ ల లోన్ వివరాలు సమగ్ర సమాచారం ఆన్లైన్ లో పొందుపరచాలని చెప్పటం జరిగింది. అలాగే మహిళల పై జరిగే అన్యాయాలను అరికట్టాలన్నారు . ఈ శిక్షణ కార్యక్రమం మూడు రోజులపాటు జరగగాఈ చివరి శుక్రవారం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ కో – ఆర్డినేటర్ లు శిరీష, వెంకటేశ్వర్లు, రంగనాయకులు, కల్పనా, వి ఓ ఏ లు క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ లు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఓబీ తదితరులు పాల్గొన్నారు.

## రాజుపాలెం హై స్కూల్ టెన్త్ విద్యార్థులకు ఎస్టీయూ బుల్లెట్ స్టడీ మెటీరియల్ పంపిణీ



**కొమరోలు పెన్ పవర్ జనవరి 23**

కొమరోలు మండలం రాజుపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎస్టీయూ బుల్లెట్ స్టడీ మెటీరియల్ ను శుక్రవారం పంపిణీ చేశారు. ఎస్ టి యు ఏపీ జిల్లా అధ్యక్షులు టీకేఎస్ ప్రసాద్ సౌజన్యంతో యూపీ నరసింహారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయంతో కొనుగోలు చేసిన స్టడీ మెటీరియల్ను టెన్త్ విద్యార్థులకు పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా రాజుపాలెం లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో శుక్రవారం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవి చంద్రశేఖర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 29 మంది టెన్త్ విద్యార్థులకు ఎస్ టి యు ఎస్ ఎస్ సి బుల్లెట్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన ఎస్టీయూ ప్రతినిధులకు ,ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ ధన్యవాదాలు తెలుపుతూ ,విద్యార్థులు స్టడీ మెటీరియల్ సద్వినియోగం చేసుకొని అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణులు కావాలని కోరారు. ఆ కార్యక్రమంలో ఎస్టియు కొమరోలు మండల శాఖ అధ్యక్షులు పాశం రామ్ ప్రసాద్ , కొమరోలు ఎంఈఓ వెంకటేశ్వర్లు,ఆ పాఠశాల హెచ?ం చంద్రశేఖర్ , ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సిహెచ్ విజయలక్ష్మి జి.సౌమిత్రి, శ్రీనివాస యాదవ్ ,ఓ వి ఎస్ జ్యోతి ,షేక్ మెహరున్నిసా, బి అరుణ దేవి, పి పరిమళ, బి అశోక్, ఏ భాస్కర్ రెడ్డి ,డి లక్ష్మీదేవి ,పి మహబూబ్ బి తోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ

**మార్కాపురం టౌన్ పెన్ పవర్ జనవరి 23**



భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ సూచనలతో శుక్రవారం మార్కాపూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ - 2026 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని బూత్ లెవల్ అధికారులు ఆర్. ఆదినారాయణ, షేక్ అస్మా,కె. వెంకటేశ్వర్లు, కె. హరిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం డివిజన్ డిప్యూటీ డీఈఓ యం. శ్రీనివాసులు, మండల విద్యాశాఖాధికారిణి కె.శార్వాణి, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి, పీడీ లు డి.శ్యామలా దేవి, కె ఓబులేసు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం డివిజన్ డిప్యూటీ డిఈఓ ఎం శ్రీనివాసులు విద్యార్థులను ఉద్దేశించి 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునేలా విద్యార్థులు వారి గ్రామాల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాముఖ్యతను, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఓటు వేయాల్సిన ఆవశ్యకతను వారు వివరించారు. అనంతరం విద్యార్థులందరితో కలిసి జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## బాదినేని పల్లెలో యూనిట్ ఇన్చార్జి ముత్తుముల ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**ఆనందోత్సవాలతో నిర్వహించిన నారా లోకేష్ జన్మదిన వేడుకలు -భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలు హర్షధ్వనాల మధ్య నారా లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎల్లారెడ్డి, పలువురు టిడిపి నేతలు కార్యకర్తలు...**






**కొమరోలు పెన్ పవర్ జనవరి 23**

రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి తెలుగుదేశం పార్టీ యువనేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనయుడు నారా లోకేష్ జన్మదిన వేడుకలను కొమరోలు మండలం బాధినేనిపల్లి గ్రామంలో శుక్రవారం సాయంత్రం ఘనంగా, ఆనందోత్సవాలతో జరిగాయి. బాదినేని పల్లె తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇన్చార్జి ముత్తుముల ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి నివాస గృహ ప్రాంగణంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన భారీ కేక్ ను టిడిపి నేతలు, కార్యకర్తల, అభిమానుల హర్షద్వానాల మధ్య ఎల్లారెడ్డి కట్ చేసి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నారా లోకేష్ జన్మదిన వేడుకలతో బాదినేని పల్లె గ్రామంలో పండుగ, సందడి వాతావరణం ఏర్పడింది. నారా లోకేష్ జన్మదిన వేడుకల కార్యక్రమంలో ముత్తుముల ఎల్లారెడ్డి మాట్లాడుతూ, నారా లోకేష్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, ఆయన నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ ,ఆంధ్రప్రదేశ్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మంగళగిరి శాసనసభ్యులుగా రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రిగా, పనిచేస్తున్న నారా లోకేష్ ఆ పదవులకు వన్నె చేస్తున్నారని, పేదలు, నిరుపేదలు, మధ్యతరగతి వారి సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి తమదైన శైలిలో కృషి చేస్తూ ప్రజలను ఆదుకుంటున్నారని పేర్కొన్నారు .సామాన్య కార్యకర్తగా తాను నారా లోకేష్ ను కలిసి తన చిన్న సమస్యను వివరించగా వెంటనే ఆయన స్పందించి ఆ సమస్యను పరిష్కరించి తనకు మేలు చేశారని ఎల్లారెడ్డి గుర్తుచేసుకున్నారు. నారా లోకేష్ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించి, రాష్ట్ర అభివృద్ధికి, తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేసే అవకాశం ,అదృష్టం కల్పించాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లుగా ఆయన తెలిపారు. ఆ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు వేమిరెడ్డి రాజారెడ్డి ,లుక్కు శరత్ బాబు, ఎం వెంకట రెడ్డి, గట్టు బాలయ్య, ఎర్రి గోపాల్, మల్లికార్జున ,డి పోలిరెడ్డి తోపాటు బాదినేనిపల్లి యూనిట్ పరిధిలోని గ్రామాల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ సహాయాల్లో కందుకూరు టాప్

## -కూటమి ప్రభుత్వంలో 10 కోట్లకు పైగా విడుదల -ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పిస్తున్నామన్న ఎమ్మెల్యే ఇంటూరి

## -టిడిపి కార్యాలయంలో 53 మంది లబ్ధిదారులు లకు 45.27 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**కందుకూరు పెన్ పవర్, జనవరి 23**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అత్యధికంగా కందుకూరు నియోజకవర్గానికి ఆర్థిక సహాయాలు మంజూరైనట్లు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు. కందుకూరు లోని టిడిపి కార్యాలయంలో 53 మందికి 45.27 లక్షల విలువైన సీఎంఆర?ఫ్ చెక్కులను శుక్రవారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజల ఆరోగ్య భద్రతకు అండగా నిలుస్తున్నారని చెప్పారు. అనారోగ్య కారణాలతో ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకున్న పేదల కోసం... దరఖాస్తు చేసిందే తడువుగా ఆర్థిక సహాయాలు అందిస్తున్నారని చెప్పారు. ఇప్పటివరకు కందుకూరు నియోజకవర్గంలో 10 కోట్లకు పైగా నిధులు అందించామని తెలిపారు. అత్యధికంగా చెక్కులు మన నియోజకవర్గానికి రావడం అదృష్టమని, అందుకు ముఖ్యమంత్రి కి రుణపడి ఉంటామని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. పేదలకు మేలు చేసేందుకు చంద్రబాబు నాయుడు ఎంతగా తపిస్తున్నారో ప్రజలు గమనించాలని, కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని ఆదరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు



మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, రాష్ట్ర ఏపీ ఐఈడబ్ల్యూ కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు అల్లం వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు నార్నే రోశయ్య, పిడికిటి వెంకటేశ్వర్లు ఉప్పుటూరి



శ్రీనివాసరావు, చదలవాడ కొండయ్య, షేక్ రూబీ, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, కూనం నరేంద్ర, కల్లూరి శైలజ, పువ్వాడి మౌనిక, షేక్ మున్నా, షేక్ సలాం, ముచ్చు శ్రీను, కొత్తూరి సుధాకర్ మురారి శెట్టి సుదీర్, మురారిశెట్టి శ్రీకాంత్, నియోజకవర్గంలోని అనుబంధ సంఘాల అధ్యక్షులు వార్డు, గ్రామ పార్టీ అధ్యక్షులు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ శివసాయిలో ఘనంగా వసంత పంచమి వేడుకలు





**కందుకూరు పెన్ పవర్ జనవరి 23**

పట్టణంలోని శ్రీ శివ సాయి పబ్లిక్ స్కూల్లో కరస్పాండెంట్ ఓరుగంటి శివరామయ్య ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేద మంత్రోచ్చారణ మధ్య అత్యంత భక్తి శ్రద్ధలతో విద్యార్థుల చేత ఈ వేడుకను నిర్వహించారు. నూతన ప్రవేశ విద్యార్థుల చేత అక్షరాభ్యాసం చేయించారు. 10వ తరగతి విద్యార్థుల చేత ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రిపబ్లిక్ వేడుకలకు విశ్రాంత ఉద్యోగుల ఆట విడుపు



**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 24**

రిపబ్లిక్ డే వేడుకలను పురస్కరించుకుని గిద్దలూరు విశ్రాంత ఉద్యోగుల సంఘ భవన సముదాయమునందు, అధ్యక్షులు జి రవీంద్రనాధా రెడ్డి, వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ కె. తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఆటల పోటీలను నిర్వహించారు. ఈ అట్లపోటీలకు పి. వెంకటరామి రెడ్డి ,బి. ఆదినారాయణ ఎమ్. భాస్కర్ రెడ్డి ,బి. పాండు లు సహకరించారు.ఈ ఆటల పోటీలు ఆహ్లాదకర వాతావరణంలో విశ్రాంత ఉద్యోగులందరికి నిర్వహించారు మెమరీ టెస్ట్ లో ప్రధమ బహుమతి జి. రవీంద్రనాథా రెడ్డి , ద్వితీయ బహుమతి వై వి.రంగయ్య , తృతీయ బహుమతి పి. కమాల్ సాహెబ్ లు గెలుపొందారు. రింగ్ షూటింగ్ లో , ప్రధమ బహుమతి డి. బాలవెంకట రెడ్డి ద్వితీయ బహుమతి జి ఎల్. ప్రతాప రెడ్డి విజేతలుగా నిలిచారు . ఈ ఆట పాటలు శనివారం కూడా నిర్వహించ నున్నారు.

# మంత్రి నారా లోకేష్ 43వ పుట్టినరోజు సందర్భంగా కనిగిరిలో రక్తదాన శిబిరం



కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జనవరి 23

రాష్ట్ర మంత్రి నారా లోకేష్ 43వ పుట్టినరోజు సందర్భంగా కనిగిరి నియోజకవర్గంలో ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ డ్రైవ్?కు ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన లభించింది. రక్తదాన శిబిరం ఉదయం 8 గంటల నుంచే ప్రారంభమై సాయంత్రం వరకు కొనసాగింది. నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన యువతతో పాటు మహిళలు కూడా స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయడం విశేషం. మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి రక్తదానం చేశారు. ఈకార్యక్రమంలో మొత్తం 430 మంది రక్తదానం చేశారు. కనిగిరి టౌన్ 123 మంది, పామూరు 75 మంది, సీఎస్ పురం 75 మంది, హెచ?ంపాడు 52 మంది, కనిగిరి రూరల్ 47 మంది, వెలిగండ్ల 37 మంది, పీసీ పల్లి 21 మంది రక్తదానం చేశారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ ఎన్టీఆర్ ట్రస్ట్ తరఫున సర్టిఫికెట్లు అందజేయడంతో పాటు, ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదుగా ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రక్తదానం చేసిన దాతలందరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ప్రతినిధులు, కూటమి శ్రేణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గాయత్రీలో ఘనంగా వసంత పంచమి వేడుకలు





**కందుకూరు పెన్ పవర్, జనవరి 23**

వసంత పంచమి శుభ సందర్భంగా శ్రీ గాయత్రీ ఒలింపియాడ్ స్కూల్‌లో వైభవంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సరీ తరగతిలో నూతనంగా చేరిన చిన్నారుల కోసం అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి శ్రీ గాయత్రీ ఎడ్యుకేషనల్ ఇన్?స్టిట్యూషన్స్ చైర్మన్ సిహెచ్ రామకృష్ణ రావు ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులను ఆశీర్వదించి, వారి విద్యాభ్యాసానికి శుభారంభం కలగాలని ఆకాంక్షించారు. అలాగే శ్రీ గాయత్రీ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ సిహెచ్ ఉషా చంద్రిక విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, చిన్ననాటి విద్య ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమానికి నూతనంగా చేరిన చిన్నారులు వారి తల్లిదండ్రులతో కలిసి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చిన్నారుల ఆనందోత్సాహాలతో, సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ అక్షరాభ్యాసం కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నీలు కుమారి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పాగాకులో ఆకు రెలుపులు, క్యూరింగ్, గ్రేడింగ్ పై శిక్షణ కార్యక్రమం



**పొన్నలూరు పెన్ పవర్ జనవరి 23**

మండలంలోని చౌటపాలెం గ్రామంలో పొగాకు రైతులకు పాగాకులో ఆకు రెలుపులు, క్యూరింగ్, గ్రేడింగ్,గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా పొగాకు బోర్డు అధికారులు కంపెనీల ప్రతినిధులు పొగాకు తోటలు పోగాకు క్యూరింగులును పరిశిలించడం జరిగింది. ఈ సందర్భంగా 26పొగాకు బోర్డు వేలం నిర్వహణాధికారి వి శివ కుమార్ ది గ్రేట్ మాట్లాడుతూ పూర్తిగా పక్వానికి వచ్చిన ఆకులను మాత్రమే తుంచి అల్లి బ్యారనల్లో అమర్చవలెనని తప్పనిసరిగా టార్పలిన్ పట్టలను వాడవలిసినదిగా తెలియజేశారు. దీని వలన ఇతర అన్యపదార్థలు రాకుండా జాగ్రత్త పడవచ్చునని అన్నారు. పచ్చి ఆకులను ఎండ తగలకుండా జాగ్రత్త పడవలెనని ఆకులు అల్లినప్పుడు ఎక్కువగా పండిన ఆకులు, పక్వానికి రాని ఆకు పచ్చని ఆకులు విడివిడిగా కర్రలకు అల్లుకోవాలని పచ్చి ఆకులు నేల పై కాకుండా టార్పలిన పట్టలపై దించి అల్లుకోవాలని తెలియపరిచారు. పొగాకు క్యూరింగ్ లో తీసుకోవాలసిన మొలకువలు అనగా బ్యారన్ లో లీకేజీలు లేకుండాచూసుకోవాలని పొగాకు గొట్టాలపై ఇనుప జాలి అమర్చడం (అగ్ని ప్రమాదం నిరూరించవచ్చు) బ్యారెన్ లో ఉష్ణోగ్రత తెలియజేసే క్యూరోమిటర్ తప్పనిసరిగా అమర్చవలెనని ఎట్టి పరిస్థితులలోను బ్యారన్ పరిమితికి మంచి కర్రలు ఎక్కించకూడదని అన్నారు. పొగాకులో ఇతర అన్యపదార్థాలు కలవకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి చౌటపాలెం గ్రామ రైతులకు సవివరంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ టి సి ప్రతినిధి కె.విజయ్ ,జి. పి. ఐ. ప్రతినిధి గోపి ,పి.ఎస్.ఎస్. ప్రతినిధి రామాంజనేయులు పొగాకు బోర్డు అధికారులు సిబ్బందులు చౌటపాలెం గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవనం చట్టరీత్యా నేరం

**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 24**

గిద్దలూరు పట్టణంలో ఇన్‌చార్జి ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు అర్బన్ సీఐ సురేష్ శుక్రవారం ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. గిద్దలూరు నుంచి నరవ వెళ్లే మార్గంలో ఉన్న వెంచర్ల పరిసర ప్రాంతాల్లో కొందరు వ్యక్తులు బహిరంగంగా మద్యం సేవించి, ఖాళీ మద్యం సీసాలు, కవర్లు, ప్లాస్టిక్ చెత్తను అక్కడికక్కడే పడవేయడంతో అర్బన్ సీఐ సురేష్ మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికుల సహకారంతో అక్కడ ఉన్న ఖాళీ మద్యం సీసాలు, మద్యం ప్యాకెట్ల కవర్లను పూర్తిగా తొలగించి శుభ్రపరిచారు. సేకరించిన ప్లాస్టిక్ కవర్లను అక్కడికక్కడే కాల్చివేసి పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు. ఈ సందర్భంగా సీఐ సురేష్ మాట్లాడుతూ, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. కొందరు ఇష్టారాజ్యంగా ఎక్కడపడితే అక్కడ మద్యం సేవించి సీసాలు, చెత్తను పడవేయడం వల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని, అలాగే ఇది అసాంఘిక కార్యక్రమాలకు దారితీసే ప్రమాదం ఉందన్నారు. మద్యం మత్తులో గొడవలు, హింసాత్మక ఘటనలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, కుటుంబాలు విచ్ఛిన్నమవ్వడం, రోడ్డు ప్రమాదాలు సంభవించడం వంటి దుష్పరిణామాలు కూడా మద్యం వల్లనే జరుగుతున్నాయని పేర్కొన్నారు.



భవిష్యత్తులో కూడా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ పట్టుబడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ సురేష్ హెచ్చరించారు. ప్రజలు తమ బాధ్యతను గుర్తించి, పరిశుభ్రతను కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఇమాన్యుయల్, ఏఎస? జిలాని, పోలీస్ సిబ్బంది, మున్సిపాలిటీ పారిశుధ్య సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు.

# పాలూరులో దారుణం..

## సరుగుడు తోట ధ్వంసం





**కందుకూరు పెన్ పవర్, జనవరి 23**

మండలంలోని పాలూరు గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. ఏడాది క్రితం వేసిన సరుగుడు తోటను గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేశారు. మూడు ఎకరాల్లో వేసిన ఆ తోటలో చాలా భాగం రాత్రి వేళ ధ్వంసం చేసినట్లు శుక్రవారం ఉదయం స్థానికులు గుర్తించారు. గోసల వెంకా రెడ్డి ఆ పొలాన్ని కౌలుకు తీసుకుని సరుగుడు వేసినట్లు తెలిసింది. ఆయన ఊర్లో లేని సమయంలో ఈ దారుణం జరిగిందని గ్రామస్థులు చెబుతున్నారు.

# ఫీడర్ లో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేత

**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 23**

కేశవరాజు కుంట 11 కే.వి. ఫీడర్ లో మరమ్మతుల కారణంగా శనివారం చిన్న మల్లేశ్వర కాలనీ, కేశవరాజు కుంట తదితర ప్రాంతాలకు ఉదయం 09.30 గం. నుండి మధ్యాహ్నం 01.00 గం. వరకు అలాగే 11 కే.వి. బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ ఫీడర్ లో మరమ్మతుల కారణంగా ఇస్లాంపేట 1వ లైన్ నుండి 8వ లైన్ వరకు, మహేంద్ర నగర్ ఫస్ట్ లైన్, మహేంద్ర నగర్ 3వ లైను, బాపూజీ కాంప్లెక్స్ వెనుక వైపు తదితర ప్రాంతాలకు మధ్యాహ్నం 02.00 గం. నుండి సాయంత్రం 05.00 గం. వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఒంగోలు టౌన్ డి.ఈ.ఈ కె.వి. పాండురంగా రావు ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించ వలసినదిగా ఆయన కోరారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# స్కూల్ బస్సు ఢీకొని భర్త మృతి.. భార్యకు తీవ్ర గాయాలు

## అద్దంకి మండలం, తిమ్మాయపాలెం వద్ద ప్రమాదం



### ఘటనా స్థలానికి చేరుకున్న సీ.ఐ సుబ్బారాజు






**అద్దంకి ఆర్సి ఇన్చార్జి, పెన్ పవర్, జనవరి 23:**
అద్దంకి మండలం, తిమ్మాయపాలెం వద్ద శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలైనట్లు సమాచారం. తిమ్మాయపాలెం ఇటుక బట్టీల సమీపంలో ఓ ప్రైవేటు స్కూల్ బస్సు, ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ఈ విషాదం జరిగింది. ?స్థానికుల నుంచి అందుతున్న సమాచారం మేరకు.. ముండ్లమూరు మండలం, ఉల్లగల్లు గ్రామానికి చెందిన దంపతులు పని నిమిత్తం స్కూటీపై అద్దంకి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో భర్త అక్కడికక్కడే మృతి చెందగా, భార్యకు తీవ్ర గాయాలైనట్లు సమాచారం. క్షతగాత్రురాలిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు. ప్రమాద విషయం తెలుసుకున్న అద్దంకి సీ.ఐ సుబ్బరాజు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అయితే మృతుడి వివరాలు, ప్రమాదం ఎలా జరిగిందనే అంశాలు, కేసు నమోదు వివరాలు, ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**'క్రమశిక్షణ' రెవెన్యూ శాఖకు మారుపేరు**

**– ఇంచార్జ్ ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న**




**అద్దంకి ఆర్సి ఇన్చార్జి, పెన్ పవర్ జనవరి 23**
రెవెన్యూ శాఖ క్రమశిక్షణకు మారుపేరని, అదే స్ఫూర్తితో డివిజన్ పరిధిలోని రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అద్దంకి ఇంచార్జ్ ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న పిలుపునిచ్చారు. శుక్రవారం అద్దంకిలోని వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో డివిజన్ పరిధిలోని రెవెన్యూ సిబ్బందికి 'ఏపీ రీ-సర్వే ప్రాజెక్టు'పై డివిజనల్ స్థాయి రిఫ్రెషర్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆర్డీవో మాట్లాడుతూ.. రెవెన్యూ విషయాలపై, ముఖ్యంగా రీ-సర్వే ప్రాజెక్టుపై సిబ్బంది పూర్తి అవగాహనతో ఉండాలన్నారు. విధి నిర్వహణలో ఏవైనా సందేహాలు ఉంటే పైఅధికారుల ద్వారా నివృత్తి చేసుకోవాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలందించే దిశగా సిబ్బంది పనితీరు ఉండాలని ఆకాంక్షించారు.

**ఓటరు ప్రతిజ్ఞ..:** జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శిక్షణకు ముందు అధికారుల చేత ఆర్డీవో ప్రతిజ్ఞ చేయించారు. ప్రజాస్వామ్యం పట్ల విశ్వాసం కలిగి ఉంటామని, ఎన్నికల్లో నిర్భయంగా, ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగించుకుంటామని సిబ్బంది సామూహికంగా ప్రతిజ్ఞ చేశారు. ?ఈ కార్యక్రమంలో అద్దంకి తహసీల్దార్ శ్రీ చరణ్, కొరిశపాడు తహసీల్దార్ జీ.వి. సుబ్బారెడ్డి, డివిజన్ పరిధిలోని మిగిలిన మండలాల తహసీల్దార్లు, ఇతర రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలతో లోకేష్ జన్మదినోత్సవం

**అద్దంకిలో నిర్వాసిత కుటుంబాలకు నిత్యావసరాల పంపిణీ**

**ఘనంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న టీడీపీ శ్రేణులు**

**అద్దంకి ఆర్సి ఇంచార్జ్, పెన్ పవర్ జనవరి 23:**
రాష్ట్ర ఐటీ, విద్య, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను అద్దంకి నియోజకవర్గంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మంత్రి గొట్టిపాటి. రవికుమార్ పిలుపు మేరకు పార్టీ శ్రేణులు కేవలం సంబరాలకే పరిమితం కాకుండా సేవా కార్యక్రమాల్లో పాల్గొని మానవత్వాన్ని చాటుకున్నారు. ముందుగా అద్దంకి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో వేడుకలు జరిగాయి. నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ కేక్ కట్ చేసి నారా లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో, యువతకు ఉపాధి కల్పనలో లోకేష్ చూపిస్తున్న చొరవ అభినందనీయమని కొనియాడారు.

**నిర్వాసితులకు భరోసా..:** అనంతరం శింగరకొండ స్టేడియం వద్ద ఎన్ఎస్పీ కాలువ కట్ట అభివృద్ధి పనుల కారణంగా ఇళ్లు కోల్పోయిన నిర్వాసిత కుటుంబాలను పరామర్శించారు. లోకేష్ పుట్టినరోజు సందర్భంగా వారికి బియ్యం, వంట నూనె, పప్పు దినుసులు తదితర నిత్యావసర సరుకులతో కూడిన కిట్‌లను పంపిణీ చేశారు. కష్టకాలంలో ప్రభుత్వం, పార్టీ తమకు అండగా ఉంటుందని నిర్వాసితులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గ టీడీపీ ముఖ్య నేతలు, తెలుగు యువత, తెలుగు మహిళా విభాగం ప్రతినిధులు, కూటమి పార్టీల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రాష్ట్ర అభివృద్ధి కోసం, భావితరాల భవిష్యత్తు కోసం ఆలోచించే వ్యక్తి నారా లోకేష్ బాబు



**పామూరు, పెన్ పవర్, జనవరి 23.**
రాష్ట్ర అభివృద్ధి కోసం, భావితరాల భవిష్యత్తు కోసం ఆలోచించే వ్యక్తి నారా లోకేష్ బాబు. విద్య మరియు ఐటీ శాఖ మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలను బోట్లగుడూరు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధనరావు, మండల పార్టీ అధ్యక్షుడు బొల్లా నరసింహారావు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ ముఖ్యఅతిథిలుగా పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాతకు తగ్గ మనవడిగా, తండ్రికి తగ్గ తనయుడిగా, ప్రజాసేవే ప్రతిక్షణం ఆలోచనగా, రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా నారా లోకేష్ బాబు ఆలోచనలు ఉంటాయని, ఐటీ శాఖ మంత్రిగా రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొని వస్తూనే, విద్యాశాఖ మంత్రిగా విద్యకు టెక్నాలజీని జోడిస్తూ నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారని, మరోపక్క కార్యకర్తల సంక్షేమ నిధి అని ఏర్పాటు చేసి కార్యకర్తలు అండగా నిలవడం జరుగుతుందని, రాబోయే రోజుల్లో ఆయన మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కోటపాటి వెంకటేష్ మరియు గ్రామ యువత మరియు తెలుగుదేశం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసంస్కృతి స్కూల్‌లో వసంత పంచమి వేడుకలు





**కందుకూరు పెన్ పవర్, జనవరి 23**
పట్టణంలోని గుర్రంవారిపాలెం లోని శ్రీ సంస్కృతి స్కూల్ లో శుక్రవారం వసంత పంచమి వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో, విద్యార్థులను విజ్ఞాన వంతులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఒక పండుగలా కాకుండా విద్యార్థుల జీవితాలలో వెలుగు నింపే ఒక విద్యా ఉత్సవం లా నిర్వహించారు. నూతనంగా పాఠశాలలో చేరడానికి వచ్చిన చిన్నారులకు పురోహితుల మంత్రోచ్ఛారణల మధ్య తల్లిదండ్రుల సమక్షంలో చిన్నారుల చేత బియ్యం పోసిన పళ్లెంలో ఓం నమః శివాయ,సిద్ధం నమః అని అక్షరాలు దిద్దించి సరస్వతి దేవి సాక్షిగా విద్యాభ్యాసాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన తల్లిదండ్రులు చదువు ఒక్కటే మనిషిని సంపూర్ణంగా మారుస్తుందని అటువంటి విద్యా ప్రమాణాన్ని ఇంత గొప్పగా ప్రారంభించడం మా అదృష్టమని తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ కొంకా చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్య అనేది మనిషికి మూడవ కన్ను వంటిది. అటువంటి విద్యను ప్రారంభించే పవిత్ర ఘట్టమే అక్షరాభ్యాసమనీ,బిడ్డ చేత బియ్యం పై అక్షరాలు రాయించడం వెనుక ఒక గొప్ప అర్థం ఉందని, బియ్యం మనకు ఆహారాన్ని ఇస్తాయి, అలాగే విద్య మనకు జీవన ఆధారాన్ని ఇస్తుందనీ,కాబట్టి ఈ రోజు అక్షరమాల నేర్చుకుంటున్న ఈ చిన్నారులు, రేపటి రోజు ప్రపంచానికి సందేశం కావాలనీ,చదువుతో పాటు సంస్కారాన్ని, విజ్ఞానంతో పాటు వినయాన్ని అలవరుచుకొని, తల్లిదండ్రులకు ఈ దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులకు తల్లిదండ్రులకు వసంత పంచమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హరి, వైస్ ప్రిన్సిపాల్ శోభారాణి, అకడమిక్ కో ఆర్డినేటర్ శకుంతల ఉపాధ్యాయులు పాల్గొని చిన్నారులకు తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 23**
విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంట వరకు పోలీసు ట్రైనింగ్ కాలేజ్, జిల్లా పోలీస్ కార్యాలయంలో, సుజాత నగర్, సోనియాగాంధీ నగర్, చెన్నకేశవ మాన్యం,ఎన్ టి ఆర్ పార్క్,శ్రీనగర్ కాలనీ , కర్నూలు రోడ్డు తదితర ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయము కలదని టౌన్ విద్యుత్ డి.ఇ.ఇ. కె.వి.పి. రంగారావు తెలియజేశారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించవలసినదిగా ఆయన కోరారు.

## గ్రామ స్థాయిలో మహిళలు సమైక్యం కావాలి



**పొన్నలూరు పెన్ పవర్ జనవరి 23**
స్థానిక వెలుగు కార్యాలయంలో శుక్రవారం ఈనారి సిఆర్పిఎస్ లుగా ఎంపికైన వారికి ఏపిఎం శ్రీనివాస్ అధ్యక్షతన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ పేదరిక నిర్మూలన కార్యక్రమం ద్వారా మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందే దిశగా ప్రభుత్వం వివిధ రకాల పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలు స్వయం సహాయక సంఘాలు అభివృద్ధికి చేకూరాలంటే గ్రామస్థాయిలో మహిళ సమైక్యలు బలోపేతం కావాలని సూచించారు. ప్రభుత్వం ప్రతి 10 సంఘాలు ఒకరు చొప్పున సంఘ సభ్యులను ఈనారి సిఆర్పిఎస్లుగా గుర్తించి సర్ఫ్ అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీలు ఈ నారీలు పాల్గొన్నారు.

## మల్లికార్జున్ రెడ్డి సూపర్ స్పెషాలిటీ ఆధ్వర్యంలో అన్నదానం



**పామూరు, పెన్ పవర్, జనవరి 23.**
మండల కేంద్రమైన పామూరు పట్టణంలో రవణమ్మ మెమోరియల్ మల్లికార్జున రెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, యువ సముద్రం ఫౌండేషన్, నెక్స్ జెన్ రోబో టిక్స్ వారి ఆధ్వర్యంలో శనివారం కందుకూరు రోడ్డు లోని పోలీస్ స్టేషన్ సమీపంలో శనివారం అన్నదానం మల్లికార్జున్రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చేందుకు ప్రతి శనివారం తమ ట్రస్ట్ ద్వారా మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల నుండి 3 గంటల వరకు అన్నదానం నిర్వహిస్తున్నామన్నారు.

## జేపీ చెరువు మండల ప్రైమరి పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు



**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 24**
రాచర్ల మండలం జేపీ చెరువు ప్రైమరి పాఠశాలలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి దేవికి అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, పిల్లలకు వేదాశీస్సులు అందజేశారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నోట్ పుస్తకాలను, ఆట వస్తువులను వై వి నారాయణ రెడ్డి పంపిణీ చేశారు.

## స్వచ్ఛ భారత్ స్వచ్ఛ రథం ఎమ్మెల్యే చేతులమీదుగా నేడు ప్రారంభం.

**పామూరు, పెన్ పవర్, జనవరి 23.**
పామూరు పట్టణంలో ఈరోజు సాయంత్రం నాలుగు గంటలకు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్. ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి చేతుల మీదుగా స్వచ్ఛ రథం వాహనాన్ని ప్రారంభిస్తారని గ్రామ అభివృద్ధి అధికారి ఎం. అరవింద రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు మరియు స్వచ్ఛతపై ఆసక్తి గల ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి హాజరై, విజయవంతం చేయాలని గ్రామ అభివృద్ధి అధికారి ఎం. అరవింద రెడ్డి గ్రామ ప్రజలను కోరారు.

